

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


డిసెంబరు లోపు టిడ్కో ఇళ్ల పూర్తికి చర్యలు

- మంత్రి నారాయణ

11

ఇండియా కూటమితో పొత్తు కోసమే ఢిల్లీకి జగన్

- ఆర్థిక మంత్రి పయ్యావుల

11

# ప్రజాస్వామ్య పునాదులపై దాడి!

## జగన్ దురాగతాలను అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టిన చంద్రబాబు

- రాజకీయాలకు జగన్ అనర్హుడు
- పోలీసులను అడ్డుపెట్టుకుని అరాచకం
- ఐదేళ్లు అత్యంత దుర్మార్గపాలన
- నాపై 17 కేసులు, టీడీపీ నేతలు, కార్యకర్తలపై కేసులకు లెక్కే లేదు
- అక్రమ కేసులు పెట్టిన అధికారులపై చర్యలు తప్పవు
- మా హయాంలో శాంతి, భద్రతలకు అత్యంత ప్రాధాన్యత
- డిప్యూటీ సీఎం పవన్ సూచన మేరకు వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ
- వైసీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల

2 లో



### ఆర్థికశాఖపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్

- పెండింగ్ బిల్లులు రూ.1,41,588 కోట్లు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పుల ఊబిలో రాష్ట్రం
- రాష్ట్రం అప్పులు రూ.10 లక్షల కోట్లుపైనే
- నేడు శ్వేతపత్రం విడుదల

3 లో

## సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి

- మహిళలను ట్రోల్ చేస్తే కఠిన చర్యలు
- సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి(చైతన్యరథం): సోషల్ మీడియా మీద ప్రత్యేకంగా ఫోకస్ పెడతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలను ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తే ఏం చేస్తామో.. చేసి చూపిస్తాం అన్నారు. సోషల్ మీడియా ట్రోలింగ్స్‌ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేక విభాగం పెడతామని ప్రకటించారు.. కక్ష సాధింపు ఆలోచన పక్కన పెట్టండి. బాధ్యతతో వ్యవహరించాలి.. ప్రజలకు సేవ చేయాలి అని సూచించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఓ రోజంతా శాంతి భద్రతలపై చర్చిద్దాం.. వివిధ వర్గాలు, ఉద్యోగులు, అమరావతి రైతులపై తప్పుడు కేసులు పెట్టారు. ఈ కేసులను ఏం చేయాలనే దానిపై సమీక్షిస్తాం. తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడం ఖాయం అని స్పష్టం చేశారు.

## పొలిటికల్ పెన్‌కౌంటర్



అసెంబ్లీ సమావేశాలనుంచి ఎస్కేప్ అవ్వడానికి ఢిల్లీలో ధర్నా నిర్వహించిన వైసీపీ నేత జగన్ -తనవి ఉడత బెదిరింపులేనని మరోసారి నిరూపించుకున్నారు. 24 గంటలు తిరక్కముందే -జగన్ జమానాలో సాగిన దాష్టీకాలపై శ్వేతపత్రం విడుదల చేసిన ఎన్డీయే సర్కారు.. శాసన సభలో వైసీపీ నిజస్వరూపాన్ని బయటపెట్టింది.

భయంతోన పడుతున్నవి
జగను 'తప్పటడుగులు.!
శిశుపాలుడి పాపాలకు...
తప్పవుగా శిక్షలు!!

ఫ్యానుపార్టీ అధినేతకు
ప్రతికూలత పెరుగుతోంది!
కథ కంచికి చేరునని
జగను గుండె జారుతోంది!!

దేశ రాజ-ధానిలోన
వీధికెక్కి ఫ్యానుపార్టీ..!
మూటగట్టుకున్నదిలే
హస్తినలో హేళు దర్జీ!!

ఫ్యానుమూక దుర్మార్గం
బయట పెట్టె శ్వేతపత్రం..!
శాసన సభ సాక్షిగా..
పరువుతీసె.. ప్రభుత్వం!!

-మహాదేవ



## చంద్రబాబు పాలనలోనే మహిళలకు రక్షణ

బొడుగుమాకులపల్లి మహిళలతో ముఖాముఖీలో భువనేశ్వరి

- వివరాలు 4 లో..

## ఒమన్‌లో చిక్కుకున్న మహిళకు లోకేష్ అభయం

9

## సాగు, తాగునీటి ప్రాజెక్టుల్లోనూ జగన్‌రెడ్డి బ్యాచ్ దోపిడీ

- మంత్రి నిమ్మల

12

## ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తాం



- జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారు
- నేడు ప్రజా ప్రభుత్వంలో బాధితులు బయటకు వస్తున్నారు
- సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నాం
- మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్

10 లో

## జగన్... ఆ 36 మంది పేర్లు చెప్పే దమ్ము లేదా?

- హోం మంత్రి వంగలపూడి అనిత

- వివరాలు 11 లో..

# ఎక్కడా తగ్గొద్దు...

- వైసీపీ రాజకీయ విమర్శలకు ధీటుగా బదులివ్వాల్సిందే
- క్యాబినెట్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- సమావేశంలో అమరావతి, పోలవరం, కేంద్ర నిధులపై చర్చ
- పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం
- గతంలో చెప్పిన విధంగానే ప్రాజెక్టు ఎత్తుకు కట్టుబడి తీర్మానం

3 లో



# ప్రజాస్వామ్య పునాదులపై దాడి!

## జగన్ దురాగతాలను అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టిన చంద్రబాబు

- రాజకీయాలకు జగన్ అనర్హుడు
- పోలీసులను అడ్డుపెట్టుకుని అరాచకం
- ఐదేళ్లు అత్యంత దుర్మార్గపాలన
- నాపై 17 కేసులు, టీడీపీ నేతలు, కార్యకర్తలపై కేసులకు లెక్కే లేదు
- అక్రమ కేసులు పెట్టిన అధికారులపై చర్యలు తప్పవు
- మా హయాంలో శాంతి, భద్రతలకు అత్యంత ప్రాధాన్యత
- డిప్యూటీ సీఎం పవన్ సూచన మేరకు వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ
- వైసీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల



అమరావతి(చైతన్యరథం): తన రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు అని స్పష్టం చేశారు. గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వైసీపీ వ్యవహరించిందని జగన్ రెడ్డి పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండగట్టారు. ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేసి, వికృత చేష్టలకు పాల్పడ్డారన్నారు. అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారని.. తన రాజకీయ జీవితంలో ఇలాంటి పాలన చూడలేదని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఇదే విషయమై హోం మంత్రి అనిత మండలిలో శ్వేతపత్రం విడుదల చేశారు. శ్వేతపత్రం విడుదల సందర్భంగా గురువారం అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడారు. ప్రభుత్వ పెద్దల కక్ష సాధింపు చర్యల్లో పోలీసులను కూడా భాగస్వామ్యం చేశారని..వారితో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది పోలీసులు వ్యవహరించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పని చేయలేమని చెప్పిన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా వేధించారని.. పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవంటూ వైఎస్సార్సీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపుతున్నారని చంద్రబాబు తప్పుబట్టారు. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించడం ఎన్డీఏ ప్రభుత్వ బాధ్యత.. తప్పుడు రాజకీయాలు చేస్తే సహించం అని చంద్రబాబు హెచ్చరించారు. గతంలో కొన్ని గ్రామాలకే ఫ్యాక్షనిజం పరిమితమైందన్న చంద్రబాబు.. గత టీడీపీ ప్రభుత్వాల హయాంలో వాటిపై శ్రద్ధపెట్టి శాంతిభద్రతలు అదుపు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణచివేశామని, మతసామరస్యానికి విఘాతం లేకుండా చేయడంతో అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని తెలిపారు. నాగరిక ప్రపంచంలో వామపక్ష తీవ్రవాదం మంచిది కాదని, గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి ఏపీలో చాలావరకు వామపక్ష తీవ్రవాదాన్ని నియంత్రించామని చెప్పారు. సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలనే దృఢసంకల్పంతో వెళ్లామని, రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా పోవడానికి టీడీపీ కారణమని పేర్కొన్నారు.

### రౌడీలపై ఉక్కుపాదం మోపాం

తమ పాలనలో రౌడీలపై ఉక్కుపాదం మోపామని, పీడీ చట్టం ప్రయోగించామని సీఎం తెలిపారు. దాదాపు 14,770 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పోలీసులు బాధ్యతగా పనిచేయాలనే ఉద్దేశంతో బాడీ వోర్న్ కెమెరాలు పెట్టామని, చోరీల నియంత్రణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పెద్దపెద్ద సమావేశాల పర్యవేక్షణకు మొబైల్ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు పెట్టామన్న సీఎం నేరాలు, దొంగతనాలు జరగకుండా ముందుగానే పట్టుకునే వ్యవస్థ తెచ్చామన్నారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ తీసుకువచ్చామని, శాంతిభద్రతల నిర్వహణతో పెట్టుబడిదారుల్లో నమ్మకం వచ్చిందని చంద్రబాబు తెలిపారు.

### ఫ్యాక్షన్ నియోజకవర్గాలుగా మార్చారు

ఐదేళ్లలో పలు ఫ్యాక్షన్ నియోజకవర్గాలను తయారు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. వైఎస్సార్సీపీ పాలనలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విధ్వంసమైందన్నారు. పోలీసుల అండతో ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని, గత పాలనలో ఎంతో మంది మానసికంగా, శారీరకంగా మనోవేదన పడ్డారని సీఎం చంద్రబాబు అన్నారు. మండలిలో 3 రాజధానుల బిల్లు విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించారని, ఛైర్మన్‌ను పనిచేయకుండా చేసి గొడవపడ్డారని అన్నారు. గత పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందన్న చంద్రబాబు ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారన్నారు. పోలీసులు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారని చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్ లేకుండా వీఆర్‌లో ఉంచేవారని, ఐదేళ్లపాటు వీఆర్‌లో ఉన్న అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు.

### ఏకంగా 17 కేసులు పెట్టారు

బాబ్లీ కేసు తప్ప తనపై గతంలో ఎప్పుడూ కేసులు లేవని, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఏకంగా 17 కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌పై ఏడు కేసులు పెట్టారన్న సీఎం.. ప్రతిపక్ష నేతలను అణచివేసేందుకు యత్నించారన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై అతి ఎక్కువగా 60కి పైగా కేసులు పెట్టారని, పల్లా శ్రీనివాసరావు ఇంటిని కూల్చివేసి వేధించటంతో ఇప్పుడు ఆయనకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిందని గుర్తు చేశారు. పులివెందులలో పోటీ చేసిన రవీంద్రనాథరెడ్డిపై కేసుపెట్టి జైలులో పెట్టారని, సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయంటూ ధూళిపాళ్ల నరేంద్రను జైలులో ఉంచారని, ప్రభుత్వాధికారులపై దాడి చేశారని కూన రవికుమార్‌పై, కేసులు పెట్టి వేధింపులకు గురిచేశారన్నారు. టీడీపీ మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారని వివరించారు. ఫర్నీచర్ దుర్వినియోగం చేశారని కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారని, ఆ అవమానంతో కోడెల ఆత్మహత్యకు పాల్పడ్డారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కేసులు పెట్టించిన అప్పటి సీఎం జగన్ ఇంట్లో ఇప్పుడు కూడా ప్రభుత్వ ఫర్నీచర్ ఉంది అని గుర్తు చేశారు. టీడీపీ నేతలు వంగలపూడి అనిత, అయ్యన్న పాత్రుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార యత్నం కేసులు పెట్టారని, అచ్చెన్న ఆపరేషన్ చేయించుకుని కదలలేని పరిస్థితుల్లో ఉన్నా, ఆరోగ్యం సరిగా లేకపోయినా 600 కి.మీ వాహనంలో తిప్పారని తెలిపారు. సంబంధం లేకపోయినా ప్రశ్నాపత్రం లీకైందని నారాయణపై కేసుపెట్టారన్నారు. రఘురామ కృష్ణరాజును లాకప్‌లో చిత్రహింసలు పెట్టి ఆ వీడియో చూసి నాటి సీఎం పైశాచిక ఆనందం పొందారని దుయ్యబట్టారు. ఐదేళ్లు సొంత నియోజకవర్గానికి ఎంపీ రఘురామ వెళ్లకుండా చేశారన్న సీఎం.. రఘురామకు సొంత నియోజకవర్గంలో కూడా భద్రత లేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

### జై జగన్ అనలేదని..

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు జనసేన కార్యాలయాలపై దాడులు జరిగాయని సీఎం తెలిపారు. జై జగన్ అనలేదని మాచర్లలో తోట చంద్రయ్యను దారుణంగా చంపారని, డ్రైవర్‌ను చంపి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారని తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ హయాంలో 300 మంది బీసీలను హత్య చేశారని వివరించారు. టీడీపీ కార్యకర్తలపై 2560 కేసులు నమోదు చేశారని చంద్రబాబు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను నియంత్రించడానికి జీవో 1 తీసుకొచ్చారని, వైఎస్సార్సీపీ హయాంలో జనసేన నేతలు, కార్యకర్తలపై 206 కేసులు, జగన్ సీఎంగా ఉన్నప్పుడు సొంత చెల్లెలైన షర్మిలపై కూడా 2 కేసులు పెట్టారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించేందుకు అంగళ్లు ప్రాంతానికి వెళ్లిన తనపై కేసులు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు.


**ఇలాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదు**

వివేకా హత్య కేసులో మొదట గుండెపోటు అని, తర్వాత హత్య అన్నారని, అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సీబీఐ వెళ్తే అడ్డుకున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలో అత్యంత సీనియర్ నాయకుడిని అని చెప్తూ.. తన రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని చంద్రబాబు అన్నారు. టాటా, రిలయన్స్ సంస్థల అధినేతలకంటే ఎక్కువ సంపాదించాలనేదే జగన్ కోరిక. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, లా అండ్ ఆర్డర్‌పై మరింత లోతుగా చర్చించాలని, అసెంబ్లీలో మరో సెషన్ నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా సీఎం మద్దతుగా స్పందించారు. లా అండ్ ఆర్డర్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ పెడదామన్నారు. శాంతిభద్రతల విషయంలో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడతామని, రాజకీయ ప్రేరేపిత కేసుల పై సమీక్షిస్తామని తెలిపారు. అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధం అని స్పష్టం చేశారు. అధికారులు చట్టాన్ని గౌరవించినప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్న చంద్రబాబు ఎన్డీఏ సభ్యులు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితిని తీసుకురావద్దని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తామని చెప్పారు. తనకు ప్రాణసమానమైన కార్యకర్తలను పోగొట్టుకున్నానని చెప్తూనే కక్ష సాధింపులు తీర్చుకునేందుకు మనకు ప్రజలు అధికారం ఇవ్వలేదన్నారు. అక్రమ కేసులపై కమిషన్ వేసేందుకు ఆలోచిస్తున్నానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రశ్నిస్తే కేసులు, దాడులే..

కొవిడ్ వేళ మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌పై, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేసిన టీచర్లపై, మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టారని సీఎం తెలిపారు. టీచర్లపై పెట్టిన అక్రమ కేసులపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

బాధలు చెప్పుకోవడానికి జగన్ ఇంటికి వెళ్తే ఆరుద్ర అనే అభాగ్యురాలిని చిత్రహింసలు పెట్టారుని, గతంలో జగన్ ఇంటి సమీపంలోనే ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరిగినా స్పందించలేదన్నారు. దొంగతనం నెపం వేసి అబ్దుల్ సలాం మరణానికి కారణ మయ్యారని, జగన్ హయాంలో దేవాలయాలపై దాడులు, అంతర్వేది రథాన్ని తగలబెట్టారని వెల్లడించారు.



# ఎక్కడా తగ్గొద్దు...

- వైసీపీ రాజకీయ విమర్శలకు ధీటుగా బదులివ్వాల్సిందే
- క్యాబినెట్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- సమావేశంలో అమరావతి, పోలవరం, కేంద్ర నిధులపై చర్చ
- పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం
- గతంలో చెప్పిన విధంగానే ప్రాజెక్టు ఎత్తుకు కట్టుబడి తీర్మానం
- నిధుల కేటాయింపుపై కేంద్రానికి అభినందన

అమరావతి(చైతన్యరథం): ఎవ్వరూ తగ్గొద్దు.. అస్సలు తగ్గొద్దంటే తగ్గొద్దు..గట్టిగా ఇచ్చి పడేయండి..వైసీపీ రాజకీయ విమర్శలకు మంత్రులందరూ ధీటుగా బదులిచ్చి తీరాల్సిం దేనని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గురువారం అసెంబ్లీ సమావే శాల్లో శాంతి భద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాత సచివాలయంలో మంత్రులతో క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రకటించిన నిధులు, పోల వరం, అమరావతి.. వైసీపీ విమర్శలపై చర్చించారు.

## ఎవ్వరూ వెనుకడుగు వేయొద్దు... స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వండి

కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పనిగట్టుకుని మరీ వైసీపీ విమర్శలు దుష్ప్రచారం మొదలెట్టింది. రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని, శాంతి భద్రతలు అదుపు తప్పాయని గల్లీ మొదలుకుని ఢిల్లీ వరకూ జగన్‌రెడ్డి అండ్ కో చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. అయితే.. అదంతా అక్షరాలా తప్పు అనే విషయాన్ని ఇప్పటికే తిప్పికొట్టిన మంత్రులు, ఆఖరికి వైసీపీ హయాంలో జరిగిన నేరాలు, ఘోరాలు.. కేసులపై కూడా మొత్తమ్మీద శాంతి భద్రతలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. అందుకే ఇకపై వైసీపీ నుంచి ఎవరు విమర్శలు చేసినా ధీటుగా ఎదుర్కొని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చి తీరా ల్సిందేనని మంత్రులకు సీఎం సూచించారు.

ఈ విషయంలో ఎక్కడా ఎవరూ వెనకడుగు వేయొద్దని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. క్లియర్ కట్‌గా సబ్జెక్టుతోనే మీడియా ఎలాంటి ప్రశ్నలు అడిగినా సరే తడబడకుండా మాట్లాడేలా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

## కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం

క్యాబినెట్ మీటింగ్‌లో పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణంపై కూడా చర్చించారు.కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం కోసం ఢిల్లీలో ఈ నెల 27న జరగనున్న నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు పెట్టనున్నారు. నీతి ఆయోగ్‌లో ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తప్పని సరి కావటంతో ఏపీ క్యాబినెట్‌లో అందుకు సంబం ధించిన అంశాలపైనా చర్చించారు. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా గతంలో నిర్దే శించిన దానికే కట్టుబడి ఉండేలా చూడాలని తీర్మా నించింది. ప్రాజెక్టు నిర్మాణబాధ్యత తామే తీసుకుంటా మని కేంద్రం చెప్పడంపైనా కేంద్రాన్ని అభి నందిస్తూ తీర్మానం చేశారు. దీంతోపాటు బడ్జెట్‌లో ఏపీకి అధిక ప్రాధాన్యం ఇవ్వటంపైనా, అమరావతికి కేటాయించిన నిధులపైనా కేంద్రాన్ని అభినందిస్తూ తీర్మానించింది. కేంద్ర నిధుల విషయంలో మంత్రులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. మొత్తానికి ఇకపై వైసీపీ నుంచి ఎలాంటి విమ ర్శలు వచ్చినా అంతకు రెట్టింపుగానే కౌంటర్ ఎటాక్ ఉండబోతోంది.

# సీఎం చంద్రబాబును కలిసి సీపీఎం నేతలు



అమరావతి (చైతన్యరథం): ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును సీపీఎం నేతలు కలిశారు. సచివాలయం లో గురువారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు,కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబురావు, కె.ప్రభాకర్‌రెడ్డి కలిసి ఎన్ని కల్లో ఘన విజయం సాధించడంపై సీఎంకు అభినందనలు తెలిపారు. ఎన్ని కల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీ ప్రకటించి 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు నిర్ణయం, పెన్షన్లు రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంపు, త్వరలో అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై సంతకాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుండి రాష్ట్రా నికి విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధించాలని సీఎం ను కోరారు.సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, పోలవరం నిర్వా సితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలన్నారు.

# ఆర్థికశాఖపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్

- పెండింగ్ బిల్లులు రూ.1,41,588 కోట్లు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పుల ఊబిలో రాష్ట్రం
- రాష్ట్రం అప్పులు రూ.10 లక్షల కోట్లుపైనే
- నేడు శ్వేతపత్రం విడుదల

అమరావతి(చైతన్యరథం): వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థికశాఖలో చోటు చేసుకున్న అనేక అవ కతవకలు,అప్పులను లోతుల్లోకి వెళ్లి వెలికి తీయాలని నిర్ణయించామన్నారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై లోతుగా పరిశీలన చేసిన కూటమి ప్రభుత్వం 2019-24 మధ్య లక్షా 41 వేల 588 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఉన్న ట్లు గుర్తించింది. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వేల కోట్లు ఉన్నట్లు తేల్చింది. 93వేల కోట్లు సీఎఫ్ఎమ్ఎస్‌లోకి అప్‌లోడ్ చేయలేదని, 48కోట్ల మేర బిల్లు లు అప్‌లోడ్ చేసినా చెల్లింపులు చేయలేద ని నిర్ధారించింది.

నీటిపారుదల శాఖ, పోలవరం బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వివిధ ప్రాజెక్టులకు చెందిన 19వేల 324 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు, ఆర్థిక శాఖ నుంచి 19 వేల 549 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు నిర్ధా రించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖలో రూ.14 వేల కోట్లకు పైగా బకాయిలు, మున్సిపల్ శాఖలో రూ.7 వేల 700 కోట్ల బకాయిలు కలిపి మొత్తంగా రాష్ట్ర అప్పులు 10లక్షల కోట్ల రూపాయలు ఉంటాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నేపథ్యంలో శు క్రవారం శాసనసభలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేయను న్నట్లు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

కాగా రాష్ట్రంలో అన్ని శాఖలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు అంశాలపై ఆయన శ్వేతపత్రాలను విడుదల చేశారు. పోలవరం, అమరావతి, విద్యుత్ రంగం, ఇసుక దోపిడీ వంటి అంశాలపై శ్వేతపత్రాలను విడుదల చేసిన చంద్రబాబు వాటి వివరాలను ప్రజల ముందుంచారు. ఈ క్రమంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం పై బుధవారం శ్వేతపత్రాన్ని విడుదల చేశా రు. గురువారం మధ్యాహ్నం శాంతి భద్రత లపై శ్వేతపత్రాన్ని విడుదల చేసి గత ప్రభు త్వంలో భద్రతా వైఫల్యాలను ఎండగట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఆర్థిక సంక్షోభా న్ని, రాష్ట్ర వాస్తవ ఆర్థికచిత్రాన్ని ప్రజల ముందు పెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమయ్యారు.

# చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సందర్శకులు, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి
- అత్యధిక స్టాళ్ల ఏర్పాటుకు ప్రచారం చేయాలి
- 7న సీఎం చంద్రబాబు ప్రారంభించే అవకాశం
- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



విజయవాడ(చైతన్యరథం): జాతీయ చేనేత దినోత్స వం సందర్భంగా వచ్చే నెల ఏడో తేదీన ఏర్పాటు చేసే చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, సౌకర్యాల కల్పనలో అలక్ష్యం చేయొద్దని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశిం చారు. చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజ్ ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను గురు వారం ఆమె పరిశీలించారు. ముందుగా మేరీస్ స్టెల్లా కాలేజీని పరిశీలించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసే ప్రాంతంలో వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని చేనేత శాఖా ధికారులను ఆదేశించారు. అనంతరం ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. సీఎం చంద్రబాబు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే చేనేత ఎగ్జి బిషన్‌ను ప్రారంభించే అవకాశముందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు పాల్గొ నవచ్చన్నారు. అతిథుల కార్ల పార్కింగ్, చేనేత కార్మికు లు, సందర్శకులకు సౌకర్యాల కల్పనపై ప్రధాన దృష్టి సారించాలని స్పష్టం చేశారు. చేనేత కార్మికులతో సీఎం చంద్రబాబు ముఖాముఖీ నిర్వహించే అవకాశముంద ని, ఇందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. 10 రోజుల పాటు జరిగే చేనేత ఎగ్జిబిషన్లను ప్రజలు సంద ర్శించేలా విస్తృతమైన ప్రచారం కల్పించాలని సూచిం చారు. చేనేత కార్మికుల్లో అవగాహన కల్పించి ఎగ్జిబి షన్‌లో అత్యధిక స్టాళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ స్టాళ్ల లో చీరలు, ఇతర చేనేత వస్త్రాల విక్రయాల ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగే అవకాశముం దన్నారు.

ప్రస్తుతం ఎంతమంది స్టాల్స్ ఏర్పాటుకు ముందు కొచ్చారని ఆరా తీశారు. 80 స్టాళ్లు ఏర్పాటు చేసే అవకాశముందని,ఇందుకోసం 300మంది చేనేత కార్మికులు రానున్నారని మంత్రికి అధికారులు వివరిం చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ స్టాళ్లు ఏర్పాటుకు వచ్చే చేనేత కార్మికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జిబి షన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





### చంద్రబాబు పాలనలోనే

# మహిళలకు రక్షణ

## - బొడుగుమాకులపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలందరికీ రక్షణ ఉంటుందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం బొడుగుమాకులపల్లి గ్రామంలో గురువారం మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు. కుప్పం ప్రజలకు, బొడుగుమాకులపల్లి గ్రామస్తులకు, మహిళా శక్తికి ప్రత్యేక నమస్కారాలు చెబుతూ ఆమె ప్రసంగం ప్రారంభించారు. తాను నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహించినప్పుడు ఇక్కడి ప్రజలు తనపై చూపిన ప్రేమ, గౌరవం తనను ఈ రోజు ఇక్కడికి తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబుపై మీరు గత 40సంవత్సరాలుగా పెట్టుకున్న నమ్మకానికి తమ కుటుంబం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. చంద్రబాబును మీ నియోజకవర్గం నుండి గెలిపించి ముఖ్యమంత్రిని చేసినందుకు కృతజ్ఞతలు. చంద్రబాబును 53రోజులు రాజమండ్రి జైల్లో నిర్బంధించినప్పుడు మహిళలు రోడ్లపైకి వచ్చి పోరాడారు. చంద్రబాబు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం మహిళలు పోరాడారు. ఇటీవలి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఒకే విధమైన తీర్పు చెప్పి రాక్షస ప్రభుత్వాన్ని గద్దెదించి, ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. నేను ముఖ్యమంత్రి భార్యగా ఇక్కడికి రాలేదు... మీలో ఒక మహిళగా ఇక్కడికి వచ్చాను. ప్రజాప్రభుత్వంలో మహిళలు ధైర్యంగా ఉండొచ్చు... గత పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్ర మహిళలకు ప్రజాప్రభుత్వంతో స్వాతంత్ర్యం వచ్చింది... ప్రతి మహిళకు నా కృతజ్ఞతలు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో దూరదృష్టితో ఆలోచించి హైదరాబాద్‌కు ఐటీని తెచ్చారు. నేడు ఐటీ లక్షలాది కుటుంబాలకు ఆర్థిక వనరుగా మారింది. రాష్ట్ర విభజన అనంతరం నూతన రాజధానిని నిర్మించేందుకు, పరిశ్రమలు తెచ్చేందుకు చంద్రబాబు ఎంతో శ్రమించారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర రాజధానిని, అభివృద్ధి పనులను విధ్వంసం చేసింది. చంద్రబాబు రానున్న కాలంలో మన రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళతారు. ప్రజలంతా సంతోషంగా ఉంటారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీర్చారు. మహిళలకు ఆర్థికంగా తమందించేలా ఎన్నో పథకాలు అమలు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసేసి పేదల పొట్టకొట్టింది. ఆగస్టు 15న చంద్రబాబు తిరిగి అన్న క్యాంటీన్లను తెరచి, పేదల కడుపు నింపుతారు. చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి పెట్టుబడులతో వస్తారు. రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది. కుప్పం నియోజకవర్గానికి కృషి విజ్ఞాన కేంద్రాన్ని చంద్రబాబు తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు చేసేందుకు చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో దీన్ని రైతులకు అందుబాటులోకి తెస్తారని భువనేశ్వరి అన్నారు.




### చంద్రబాబుతోనే అభివృద్ధి

రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరిగినా అది చంద్రబాబు వల్లనే జరుగుతుంది. రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, సురక్షిత మంచినీరు, కంపెనీలు ఏవైనా చంద్రబాబుతోనే సాధ్యం. కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు ఓ వరం... చంద్రబాబు కూడా కుప్పం ప్రజల పట్ల ప్రత్యేకమైన ప్రేమ కలిగి ఉంటారు. చంద్రబాబును రాజమండ్రిలో నిర్బంధించినప్పుడు యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు కదిలారు.. రోడ్లెక్కి పోరాడారు, నిన దించారు. ఈ ఘనత ఈ దేశంలో మరే నాయకుడికీ దక్కదు. చంద్రబాబును తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్న కుప్పం ప్రజలందరికీ నా ధన్యవాదాలు...కృతజ్ఞతలు. కుప్పం ప్రజల కోసం మా కుటుంబం ఎప్పుడూ ఏ మంచి చేయడానికైనా సిద్ధం...మా కుటుంబం మీకు రుణపడి ఉంటాం. కుప్పం ప్రజల సుఖసంతోషాల్లో మేం మీకు తోడై ఉంటామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### డ్వాక్రా మహిళలకు రూ1.10 కోట్ల చెక్కు అందజేత

స్త్రీనిధి కింద మఠం గ్రామ పంచాయతీలోని 137 మంది మహిళలకు స్వయం ఉపాధికోసం రూ.1.10 కోట్లు చెక్కును డ్వాక్రా మహిళలకు భువనేశ్వరి అందించారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏజీఎం ప్రకాష్, కుప్పం నియోజకవర్గ మేనేజర్ శ్రీకృష్ణ శరత్, పీడీ డీఆర్డీయే తులసి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసమే చంద్రబాబు తపన

- మహిళా చైతన్యంతోనే ఎన్నికల్లో అఖండ విజయం
- కుప్పం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు నెరవేరుస్తారు
- కర్లగట్ట గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): రైతుల అండగా ఉంటూ వ్యవసాయం బాగు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో ఉన్న భువనేశ్వరి గురువారం శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్లగట్టపాలెం గ్రామస్తులకు, మహిళలకు నా నమస్కారాలు అంటూ ప్రారంభించారు. రైతుల కోసం చంద్రబాబు ఎంతో తపనపడుతున్నారన్నారు. వారి బాగుకోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పోలవరం పూర్తిచేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు, నదులను అనుసంధానం చేస్తున్నారు. ఇక్కడి ప్రజలు దశాబ్దాలుగా చంద్రబాబు వెనుక నిలబడుతున్నారు. రాష్ట్రం మొత్తం చంద్రబాబుకు ఒక్కటే...ఏ ప్రాంతమూ ఎక్కువ, తక్కువ కాదు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ సమానంగా అందించారు. మారుమూల గ్రామం నుండి మహిళలను ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అనేక విధాలుగా సౌకర్యాలు గతంలో చంద్రబాబు అందించారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. జనసేన, బీజేపీ నేతలను టీడీపీ నేతలు, కార్యకర్తలు కలుపుకుపోవాలి..రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు గతంలో చంద్రబాబు పాలనలో ఏమేమి అందించారో గుర్తు పెట్టుకున్నారు. వైసీపీ పాలనలో రద్దు చేసిన పథకాలపై వారికి అవగాహన వచ్చింది. 2024 ఎన్నికల్లో మహిళలే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు. వైసీపీ పాలనలో అన్ని శాఖల్లో దోచుకుతిన్నారు.

రాష్ట్ర ప్రజలకు నామమాత్రపు పథకాలు అందించి మోసం చేశారు. వైసీపీ పాలనలో చంద్రబాబు, మా కుటుంబం, కార్యకర్తలు, నాయకులు అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారు. టీడీపీ కార్యకర్తలు పార్టీకోసం ప్రాణాలు అర్పించారే తప్ప వైసీపీకి మన కార్యకర్తలు ఎక్కడా లొంగలేదు. జై వైసీపీ..జై జగన్ అని అనలేదని మన పార్టీ కార్యకర్తలు నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యలను వైసీపీ కార్యకర్తలు పీక కోసి చంపేశారు. పూతలపట్టులో హంసవేణి అనే మహిళ మంచినీరు అడిగినందుకు వైసీపీ నాయకులు కళ్లు పీకేశారు. ఆ దమనకాండను, అరాచకాన్ని అంతమొందించేందుకే ఎన్నికల్లో ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారు. మీ నియోజకవర్గానికి పరిశ్రమలు తెస్తారు, అభివృద్ధి చేస్తారు. మీ గ్రామంలో 50 ఎకరాల్లో కేంద్రీయ కృషి విజ్ఞాన కేంద్రాన్ని చంద్రబాబు తెస్తున్నారు. రైతులకు దీన్ని పూర్తిస్థాయిలో త్వరలోనే అందుబాటులోకి తెస్తారు. కుప్పం ప్రజలకు, కర్లగట్ట గ్రామస్తులందరికీ నా ప్రత్యేక నమస్కారాలు, ధన్యవాదాలు అంటూ భువనేశ్వరి ప్రసంగం ముగించారు.

# కుప్పం రుణం తీర్చుకుంటాం

- చేతనైన సాయం చేస్తూ అండగా ఉంటా
- మా కుటుంబానికి కుప్పం ఎంతో ఇచ్చింది
- ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- సోమాపురంలో మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకే తాను వచ్చానని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం సోమాపురంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా కుప్పం ప్రజలు, టీడీపీ కార్యకర్తలు, ఆడపడుచులు, మహిళా శక్తికి నమస్కారం పెడుతున్నానన్నారు. కుప్పం నియోజకవర్గం మాకు చాలా ఇచ్చింది, ఇక్కడి ప్రజల రుణం తీర్చుకునేందుకే తాను కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నానన్నారు. కుప్పం ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, మీకు చేతనైన సాయం చేసి మీకు అండగా నిలుస్తాను, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఈ కార్యక్రమం వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని చెప్పారు. కుప్పం ప్రజలు, టీడీపీ కార్యకర్తలు వరుసగా గత 8 సార్లుగా చంద్రబాబును ఎమ్మెల్యేగా గెలిపించారు. మీ నమ్మకంతో చంద్రబాబు 4సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ఘనత కుప్పం ప్రజలకే దక్కుతుంది. మీ రుణం తీర్చుకోవాలి, మిమ్మల్ని నేరుగా కలిసి, మీకు కృతజ్ఞతలు తెలపాలనే ఉద్దేశంతో మీ ముందుకు వచ్చాను. మీ కష్టసుఖాల్లో నేను మీకు తోడుగా ఉంటానని, మీ సమస్యలను పరిష్కరించేందుకు నా శాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇస్తున్నాను. కుప్పం ప్రజలు లేకపోతే మేము, మా కుటుంబం లేదని భువనేశ్వరి ఉద్వేగంతో చెప్పారు.



## ప్రజల గురించే చంద్రబాబు తపన

చంద్రబాబు గురించి ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. చంద్రబాబు ఎప్పుడూ రాష్ట్ర ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని చూస్తారు. యువతను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ఆలోచిస్తారు. చంద్రబాబు ఎప్పుడూ కుటుంబం గురించి ఆలోచించలేదు... ప్రజల కోసమే ఆలోచిస్తారు. హెరిటేజ్ సంస్థను మా కుటుంబం సొంత కాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు స్థాపించారు. రాజకీయాలపైనే మా కుటుంబం ఆధారపడాలని చంద్రబాబు ఏ రోజూ కోరుకోరు. ప్రజాధనం దోచుకోవాలని చంద్రబాబు, మా కుటుంబం ఎప్పుడూ అనుకోదు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని నేను నిర్వహించినప్పుడు నాకు మన పార్టీ కార్యకర్తలు ఇచ్చిన ధైర్యం, మీరు చూపించిన ప్రేమాభిమానాలను మర్చిపోలేను. మాపై ఎలాంటి అవినీతి మచ్చలు లేవు కనుకే నేను, లోకేష్, చంద్రబాబు ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నాం. ఇదే మా ధైర్యం. చంద్రబాబుకు అవినీతి మరకలను బలవంతంగా అంటించాలని వైసీపీ ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నించింది. కానీ వాళ్ల ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని భువనేశ్వరి అన్నారు.

## ప్రత్యేక మేనిఫెస్టో అమలు చేస్తారు

కుప్పం ప్రజలకు చంద్రబాబు ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించారు. దానిలోని ప్రతి అంశాన్ని చంద్రబాబు అమలు చేస్తారు. కుప్పంలో పరిశ్రమలు, విమానాశ్రయం, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. చంద్రబాబును రాజమండ్రి జైల్లో 53రోజులు నిర్బంధించిన సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలతో పాటు ప్రపంచవ్యాప్తంగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. దీనికి కారణం మహిళలపై చంద్రబాబుకు ఉన్న గౌరవం, మహిళల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న దూరదృష్టి, చిత్తశుద్ధి. 2024 ఎన్నికల్లో మహిళలు ధైర్యంగా రోడ్లపైకి వచ్చారు, వారి కుటుంబ సభ్యులను కూడా ఎన్నికల సమయంలో వెనకుండి ప్రోత్సహించి రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించారు. వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎంత బెదిరించినా, మెడమీద కత్తిపెట్టినా ప్రాణాలు ఇచ్చారే తప్ప, వెనక్కి తగ్గలేదు... పార్టీని వీడలేదు. అందుకే కార్యకర్తలంటే మా కుటుంబానికి అంత గౌరవం. చంద్రబాబు కష్టాల్లో ఉన్న సమయంలో, ఆయన కోసం 306 మంది కార్యకర్తలు ప్రాణాలు వదిలారు. వారి కుటుంబాలను నేరుగా కలవాలని, వారి కుటుంబాలను ఓదార్చాలని నిజం గెలవాలి యాత్రలో భాగంగా రాష్ట్రమంతా పర్యటించాను. కుప్పం ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు... ధన్యవాదాలు అంటూ భువనేశ్వరి ప్రసంగం ముగించారు.

## భువనమ్మ సంకల్పం సంతోషకరం: ఎమ్మెల్సీ శ్రీకాంత్

ఎమ్మెల్సీ, కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు పడిన కష్టాలు, ఇబ్బందులను దూరం చేసుకునేందుకు గత ఎన్నికల్లో కుప్పం ప్రజలు ఓ యుద్ధం చేశారన్నారు. కుప్పం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచు కుంటానని భువనమ్మ మన ముందుకు వచ్చారు. కుప్పం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు భువనమ్మ సంకల్పించడం చాలా సంతోషం అన్నారు.






## సామాన్యులకు అండగా నిలవాలి

- న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో భువనేశ్వరి



కుప్పం(చైతన్యరథం): సామాన్యులకు న్యాయపరమైన సేవలు అందించి సమాజానికి తోడ్పడాలని న్యాయవాదులను ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కోరారు. కుప్పం పర్యటనలో ఉన్న భువనేశ్వరిని స్థానిక పీఈఎస్ గెస్ట్ హౌస్ వద్ద కుప్పం న్యాయవాదుల సంఘం ప్రతినిధులు గురువారం కలిసి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై సంతోషం వ్యక్తం చేస్తూ, ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని భువనేశ్వరికి న్యాయవాదులు తెలిపారు. సామాన్యుల కష్టాలు తొలగించేందు & ఉముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న చొరవను న్యాయవాదులు కొనియాడారు. నిజం గెలవాలి పర్యటనలో భువనేశ్వరికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తాము ఇచ్చిన వినతికి, నేడు అసెంబ్లీలో ఫలితం కనిపించిందన్న కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై భువనేశ్వరి స్పందిస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. న్యాయవాదులు వీలయినంత వరకు సామాన్యులకు అండగా నిలవాలని కోరారు.

## మునేశ్వరస్వామిని దర్శించుకున్న భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం శాంతిపురం మండలం, చీమనపల్లిలో మునేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భువనేశ్వరికి పార్టీ కార్యకర్తలు, తెలుగు మహిళలు పూర్ణ కలశాలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో భువనమ్మను ఆలయంలోకి ఆహ్వానించారు. మునేశ్వరస్వామికి భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం భువనమ్మకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు.





## సొంతింటి నిర్మాణ పనులు పరిశీలించిన భువనమ్మ

కుప్పం నియోజకవర్గంలోని శివాపురం సమీపంలోని సొంత ఇంటి నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం పరిశీలించారు. కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు.







పుణ్యభూమి నా దేశం నమో నమామి

చైతన్యరథం

## సంపాదకీయం

### జరగబోయేది అదేనా!?

[illegible]

## ప్రజాస్వామ్య పరిరక్షణపై జగన్ డ్రామాలు

# ఇంకానా వంచన..!?

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

ఉన్న వాగ్దానాలతో గద్దెనెక్కి - ఏ నియంత పాలనలో కనిపించని దౌర్జన్యకాండను ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగించింది జగనే. ప్రజాస్వామ్యయుత మేలుకు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన పాలనా యంత్రాంగాన్ని స్వార్థ రాజకీయాలకి బలి చేసింది జగనే. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి జగన్ అనుసరించిన దుర్మార్గపు పోకడలు గత ఐదేళ్లలో కోకొల్లలు. ప్రజాస్వామ్యంలో పాటించవల్సిన కనీస సూత్రాలను విస్మరించి - నియంత పాలనే అందించాడు జగన్. జగన్ పాలనలో చట్టాలను విస్మరించారు. లా అండ్ ఆర్డర్‌ను దుర్వినియోగం చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలతో సంబంధం లేకుండే వ్యవహరించారు. తాను చేసిందే చట్టం, చెప్పిందే న్యాయమన్న చందాన నిరంకుశ పాలన సాగించింది జగనే. [illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

## ప్రజాప్రభుత్వంతో
# చీకటి నుండి వెలుగులోకి ఏపీ



- ఐదేళ్లు గంజాయి మత్తులో రాష్ట్రాన్ని ముంచిన వైసీపీ
- యువత, మహిళల భవిష్యత్తును గంజాయి, డ్రగ్స్‌కు బలిచ్చిన వైసీపీ
- చంద్రబాబు పాలనలో యువతకు, మహిళలకు స్వర్ణయుగం
- రామకుప్పం మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్యలు

రామకుప్పం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో రాష్ట్రం చీకట్లో మగ్గిపోయిందని, 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభుత్వంతో రాష్ట్రంలో వెలుగు వచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా 3వ రోజు గురువారం రామకుప్పం గ్రామంలో పర్యటించారు. రామకుప్పం మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలిందన్నారు. ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కోల్పోయి బిక్కుబిక్కుమంటూ బ్రతికారు. మహిళలకు రక్షణ లేకుండాపోయింది...మహిళలు స్వేచ్ఛగా బ్రతికిందే లేదు. వైసీపీ నాయకులు తమ జేబులు నింపుకునేందుకు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాకు అడ్డాగా మార్చారు. రాష్ట్ర యువత భవిష్యత్తును మత్తు పదార్థాలకు బలిపెట్టి, వైసీపీ నేతలు తమ స్వార్థం చూసుకున్నారు. అందుకే రాష్ట్రమంతా ఏకమై రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించి, కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. చంద్రబాబుపై కుప్పం ప్రజలకు ప్రత్యేకమైన అభిమానం. చంద్రబాబును కుప్పం ప్రజలు వరుసగా 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటున్నారు. చంద్రబాబు చేసేదే చెబుతారు....చెప్పిందే చేస్తారు...ఈ విషయం నాకంటే మీకే ఎక్కువ తెలుసు. మా కుటుంబంపై మీరు పెంచుకున్న అభిమానం, చంద్రబాబుపై మీరు పెట్టుకున్న నమ్మకానికి మా కుటుంబం అంతా మీకు రుణపడి ఉంటుంది. కుప్పం మహిళలు 2024 ఎన్నికల్లో రోడ్లపైకి వచ్చి ధైర్యంగా నిలబడి పార్టీని, చంద్రబాబును గెలిపించుకునేందుకు కష్టపడ్డారు. వైసీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, భయపెట్టినా వాటిని ఎదురించి నిలబడ్డారు. కుప్పం మహిళల త్యాగాలు, ధైర్యానికి నా ధన్యవాదాలు. కుప్పం మహిళలకు ఎప్పుడు, ఏ కష్టం వచ్చినా నేను అండగా నిలబడతానని భువనేశ్వరి భరోసా ఇచ్చారు.

### భువనమ్మకు రామకుప్పం ప్రజలు ఘన స్వాగతం

రామకుప్పం పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తమ గ్రామానికి వచ్చిన భువనమ్మకు ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభాలతో మహిళలు స్వాగతం పలికారు. గజమాల వేసి కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంగళవాయిద్యాలతో ఓ పండుగ వాతావరణంలో భువనమ్మకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభంలో వేదికపై ఎన్టీఆర్ చిత్రపటానికి భువనమ్మ నివాళులు అర్పించారు.



# ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు రాక్షసులను చూశారు



- వైసీపీ పాశవిక పాలనపై ప్రజలు యుద్ధం చేసి గెలిచారు
- 2024 ఎన్నికలు ఓ స్వాతంత్ర్య పోరాటాన్ని గుర్తు చేశాయి
- పదవులు, అధికారం శాశ్వతం కాదు.. మీ ప్రేమాభిమానాలే శాశ్వతం
- నారాయణపురం తండా మహిళలతో ముఖాముఖిలో భువనమ్మ వ్యాఖ్యలు

రామకుప్పం, నారాయణపురం తండా (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత ఐదేళ్లలో నరరూప రాక్షసులను చూశారని, రాక్షసుల చేతిలో నలిగిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా 3వ రోజు గురువారం రామకుప్పం మండలం, నారాయణపురం తండాలో భువనేశ్వరి పర్యటించారు. మహిళలతో నిర్వహించిన ముఖాముఖికార్యక్రమంలో భువనమ్మ మాట్లాడుతూ వైసీపీ నాయకులు గత ఐదేళ్లలో తమ జేబులు నింపుకునేందుకే పనిచేశారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు వైసీపీ నేతలు ద్రోహంచేశారు. అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలపై ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలను వైసీపీ పాలనలో ఊచకోత కోశారు. అక్రమ కేసులతో జైళ్లలో మగ్గబెట్టారు. చంద్రబాబు ప్రజలకు ఏం మేలు చేయాలా అని ఆలోచిస్తారు.. కానీ గత పాలకులు ఎలా దోచుకోవాలి అనే ఆలోచించారు... అందుకే 2024 ఎన్నికల్లో వారిని చిత్తు చిత్తుగా ఓడించారు. 2024 ఎన్నికలు ఓ స్వాతంత్ర్య సంగ్రామాన్ని తలపించేలా జరిగాయి...ఈ సంగ్రామం లో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేశారు. వైసీపీ పాలన ముగిసే నాటికి రాష్ట్ర ఖజానాలో పైసా కూడా మిగల్చలేదు... అప్పులు మిగిల్చి వెళ్లారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితు ల్లో కూడా చంద్రబాబు పెన్షన్లను పెంచి, ఇంటింటికీ అందేలా చర్యలు తీసుకున్నారు. లక్షలాది మంది మొఖాల్లో చిరునవ్వు చూశారు. రాష్ట్ర ప్రజల కోసం ఇంకా ఏమేమి చేయాలో అని చంద్రబాబు కష్టపడుతున్నారు. వైసీపీ పాలనకు సంబంధించిన ఏ ఫైల్ ముట్టుకున్నా అవినీతి, అక్రమాలు బయటపడుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలంటే మరో 6నెలలు పట్టేలా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రజలంతా సంయమనం పాటించాలి. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారు. పదవులు, అధికారం శాశ్వతం కాదు...మీ ప్రేమాభిమానాలే ముఖ్యం... మీ సంక్షేమం, అభివృద్ధే మాకు ముఖ్యమని భువనేశ్వరి స్పష్టం చేశారు.





# కుప్పం గడ్డ.. ముఖ్యమంత్రి అడ్డా!

- మరోసారి నిరూపించిన జనం
- వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- తిరిగి గాడిన పెట్టేందుకు శ్రమిస్తున్న చంద్రబాబు
- ఆరిమానిపెంట గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి



రామకుప్పం, ఆరిమానిపెంట(చైతన్యరథం): కుప్పం గడ్డ...చంద్రబాబు అడ్డా..అని కుప్పం ప్రజలు గత 40ఏళ్లుగా చాటి చెబుతూనే ఉన్నారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా 3 వరోజు గురువారం రామకుప్పం మండలం ఆరిమానిపెంట గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి మాట్లాడుతూ కుప్పం గడ్డ...ముఖ్యమంత్రి అడ్డా అని ఇక్కడి ప్రజలు మరోసారి రుజువు చేశారన్నారు. కుప్పం ప్రజలకు, ఆరిమానిపెంట గ్రామస్తులకు, ముఖ్యంగా మహిళలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ఓ పండుగ వాతావరణంలో నాకు మీరు పలికిన స్వాగతాన్ని మరచిపోలేను..ఈ స్వాగతం పలకడంలో మీ సంతోషం, మీ ఉత్సాహం నాకు కనిపించింది. నాకు మిమ్మల్ని చూడడం, కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది. వైసీపీ పాలనలో ఏ విధంగా అరాచకాలు చేశారో మీరంతా గత ఐదేళ్లుగా చూశారు. వైసీపీ నాయకులు సహజ వనరులను దోచుకున్నారు, రాష్ట్ర అభివృద్ధిని 30ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిపోయారు. కుప్పం ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ఎప్పుడూ కష్టపడుతూ ఉంటారు. రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు అప్పుల్లో ముంచి, ఖజానాలో రూపాయి లేకుండా చేసినా చంద్రబాబు చెప్పిన విధంగా పెన్షన్లు పెంచి, 1వ తారీఖునే ఇంటి వద్దకు పెన్షన్లు అందించారు. ఆగస్ట్ 15న అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. కుప్పం ప్రజలకు చంద్రబాబు చెప్పిన విధంగా కంపెనీలు తెస్తారు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా యువతకు అవసరమైన కంపెనీలు, పరిశ్రమలు తెస్తారు. ఏపీకి పెట్టుబడిదారులు వచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను చంద్రబాబు త్వరలోనే ఏర్పాటు చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, ఇంటింటికీ కుళాయి, డ్రైనేజీలు, వీధి లైట్లు వంటి మౌలిక సదుపాయాలు మీకు అందిస్తారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు అమలు చేస్తారు, మీకు అండగా నిలబడతారు. రామకుప్పం నియోజకవర్గంలో రూ. 8. 5కోట్లతో టమాటా ప్రాసెసింగ్ కంపెనీని తీసుకొస్తున్నారు. మీకు కానుకగా అందించబోతున్నారు. పార్టీని నిలబెట్టేందుకు, రాక్షస పాలనను అంతం చేయడానికి కార్యకర్తలు చేసిన త్యాగాలను నేను మరువలేను. మీకు కృతజ్ఞతలు తెలిపేందుకే నేను మీ ముందుకు వచ్చాను. మీరు మీ సమస్యలపై ఇచ్చే ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు.



# చంద్రబాబు జీవితం ప్రజలకే అంకితం





- నాకు రాజకీయాలు తెలియవు, ఆసక్తీ లేదు
- త్వరలోనే మోడల్ నియోజకవర్గంగా కుప్పం
- వీర్నమల గ్రామ మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

రామకుప్పం,వీర్నమల(చైతన్యరథం): రాజకీయాలు తెలియని తాను చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో ఉంచిన సమయంలో పార్టీ కార్యకర్తల కోసం నిజం గెలవాలి యాత్రతో ప్రజల్లోకి వచ్చానని నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో ఉన్న భువనేశ్వరి గురువారం రామకుప్పం మండలం వీర్నమల గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ప్రజలు, వీర్నమల గ్రామ ప్రజలకు, నారీ శక్తికి నమస్కారాలు చెబుతూ ప్రసంగం ప్రారంభించారు. నేడు ఇలా మీ ముందు ఉన్నానంటే దానికి కారణం చంద్రబాబుపై మీరు పెట్టుకున్న నమ్మకమేనన్నారు. కుప్పం ప్రజలు చంద్రబాబుపై,మా కుటుంబంపై పెట్టు కున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు మా వంతు కృషి చేస్తున్నాము. నాకు రాజకీయాలు తెలియదు... వాటి పట్ల ఎలాంటి ఆసక్తి కూడా లేదు. చంద్రబాబును 53 రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు రాష్ట్ర ప్రజలకోసం, కార్యకర్తల కోసం నేను నిజం గెలవాలి కార్యక్రమంతో బయటకు వచ్చాను. ఆ సమయంలో మీరు నాపై చూపిన ప్రేమ, ఆదరణ, మీరు ఇచ్చిన ధైర్యాన్ని నేను మరచిపోలేను. నా భర్త జైల్లో ఉన్నారనే బాధను దిగమింగుతూనే కార్యకర్తల కుటుంబాలను ఆదరించి, వారికి అండగా నిలబడ్డాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు మహిళలు నాకు ధైర్యం ఇచ్చారు, నా వెన్నంటి నడిచి నాకు అండగా నిలిచారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మనో వేదనతో వందలాది మంది కార్యకర్తలు చనిపోయారు.వైసీపీ పాలనలో కార్యకర్తలు పడుతున్న హింసలు, ఇబ్బందులు చూసి దేవుడు ఏంటి ఇలా వదిలేశాడు అని అనుకునేదాన్ని. కానీ దేవుడే మీ కళ్లు తెరిపించి రాక్షస పాలనను అర్థమయ్యేలా చేశాడు. మీరంతా ఓటు అనే ఆయుధంతో దుర్మార్గపు పాలనను అంతం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 83శాతం ఓట్లు పోలయ్యాయి...ఇది దేశ చరిత్రలో ఓ రికార్డు. వైసీపీ పాలనలో ప్రజలు విసిగెత్తిపోయి, అసహనంతో ఉన్నారని చెప్పడానికి ఓటింగ్ శాతమే నిదర్శనం. ప్రజల కోసం ఏమి చేయాలా అని చంద్రబాబు రాత్రింబవళ్లు ఆలోచిస్తూ ఉంటారు. కుటుంబం గురించి ఎప్పుడూ చంద్రబాబు ఇలా ఆలోచించరు. చంద్రబాబును మేం ప్రజలకు అంకితం చేశాం...అయన మీ ఆస్తి. కుప్పం నియోజకవర్గం అతి త్వరలోనే మోడల్ నియోజకవర్గంగా మారబోతుంది. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలు, కంపెనీలు వైసీపీ పాలనలో రాష్ట్రం వదిలి పారిపోయాయి. ఆ కంపెనీలతో నేడు చంద్రబాబు చర్చలు జరుపుతున్నారు. వారిని మళ్లీ రాష్ట్రానికి తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తున్నారు.మాకుటుంబం మీకు ఎప్పుడూ రుణపడి ఉంటుంది. మీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### భువనమ్మకు ధన్యవాదాలు: ఎమ్మెల్సీ శ్రీకాంత్

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన వీర్నమల మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దసంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలందరికీ నమస్కారాలు.ఎన్నికలకు ముందు కుప్పం నియోజకవర్గంలో భువనమ్మ ప్రచారం చేశారు. భువనమ్మ ప్రచారం చేసిన ప్రతి గ్రామంలోని బూత్‌లో మంచి మెజార్టీ వచ్చింది. చంద్రబాబుతో పాటు తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానంటూ భువనమ్మ మన మధ్యకు వచ్చారు. గత మూడు రోజులుగా కుప్పం నియోజకవర్గంలో అలుపెరుగని ప్రయాణం చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు.కుప్పం ప్రజలపై తన బిడ్డపై కురిపిస్తున్న ప్రేమను కురిపిస్తున్నారు. సమస్యల్ని అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు నడుం కట్టారు. భువనమ్మకు కుప్పం ప్రజల తరఫున ఎమ్మెల్సీ శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.



## సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దు

**- ప్రజలకు అందుబాటులో సీనియర్ మంత్రులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు**

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శనివారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దయింది. రాష్ట్ర సీనియర్ మంత్రులు ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండి విజ్ఞప్తులు స్వీకరిస్తారు. వారితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ కూడా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండనున్నారు. ప్రజల వద్ద నుండి వారు వినతిపత్రాలు స్వీకరిస్తారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని గమనించాలని ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఒమన్‌లో చిక్కుకున్న మహిళకు లోకేష్ అభయం

అమరావతి(చైతన్యరథం): ఒమన్ దేశంలో చిక్కుకుపోయిన మహిళను స్వస్థలానికి తీసుకు వచ్చేందుకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మామిడి దుర్గ అనే మహిళ ఏజెంట్ల ద్వారా ఒమన్ దేశం వెళ్లి అక్కడ చిక్కుకుపోయింది. పనిప్రాంతంలో పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయి. ఆరోగ్యం క్షీణించినా ఎవరూ పట్టించుకోవటం లేదు. తనకు లోకేష్ అన్నే దిక్కు. రక్షించాలంటూ సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసింది. దీనిపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. భయపడవద్దమ్మా.. టీడీపీ ఎన్ఆర్ఐ విభాగానికి నీ విషయం తెలియజేశాను. వీలయినంత త్వరలో వాళ్లు నిన్ను వెనక్కి తీసుకొస్తారని సోషల్ మీడియా వేదికగా లోకేష్ స్పందించారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి...

రామకుప్పం(చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం రామకుప్పం మండలం, వీర్నమల గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. భువనేశ్వరికి ఆలయ అర్చకులు, గ్రామస్థులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వీర్నమల మహిళలు మంగళవాయిద్యాలు, పూర్ణకలశాలతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న అనంతరంభువనేశ్వరికి అర్చకులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు.

## పెద్దిరెడ్డి ఇంటి వద్ద రోడ్డు తెరిచే ఉంచాలి: హైకోర్టు

అమరావతి(చైతన్యరథం): తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి ముందు రోడ్డుకు అడ్డంగా పెట్టిన గేట్లు తెరిచి ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ గేట్లను మూసివేయవద్దని పేర్కొంది. పెద్దిరెడ్డి ఆస్తికి భద్రతాపరమైన సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు రక్షణ నిమిత్తం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఆ దరఖాస్తుపై నిబంధనల మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొంది. పెద్దిరెడ్డి స్థలంలో నిర్మాణాలపై బలవంతపు చర్యలొద్దంటూ ఈ నెల 8న ఇచ్చిన ఉత్తర్వులను 10వ తేదీన సవరించింది. ఈ ఉత్తర్వులు తాజాగా వెలుగులోకి వచ్చాయి.

తిరుపతిలోని మారుతీనగర్ నుంచి రాయల్‌నగర్ ప్రధాన రహదారికి వెళ్లేందుకు ఉన్న రహదారికి ఇరువైపులా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గేట్లు ఏర్పాటు చేసుకుని ప్రజలను ఆ మార్గం ద్వారా రానివ్వకుండా అడ్డుకుంటూ వచ్చారు. దీనిపై జనసేన నేత కిరణ్‌రాయల్‌తోపాటు పలువురు కార్యకర్తలు, ప్రజలు ఆ గేట్లను తొలగించాలని కోరుతూ పెద్దిరెడ్డి ఇంటి ముందు ఆందోళన చేశారు. ఈ సమయంలో తగిన చర్యలు తీసుకునేందుకు తమకు 48 గంటల వ్యవధి ఇవ్వాలని నాడు కార్పొరేషన్ అధికారులు కోరారు. దీన్ని ఆసరాగా చేసుకుని తమ ఇంటి గేట్లను తొలగించడంతోపాటు సిమెంటు రహదారిని కార్పొరేషన్ అధికారులు తొలగించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

### జగన్‌రెడ్డి రద్దు చేసిన దళిత పథకాలు

# త్వరలో పునరుద్ధరిస్తాం



- **ఎస్సీ, ఎస్టీలను మోసగించి కంసమామలా ద్రోహం చేశాడు**
- **ఉద్యోగాల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు**
- **బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా మోసగించాడు**
- **ఓవర్సీస్ విద్యానిధి పేరు మార్చి అంబేద్కర్‌ను అవమానించాడు**
- **రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డి.ఎస్.బి.వి.స్వామి**

అమరావతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. గురువారం శాసనసభలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానమిచ్చారు. టీడీపీ హయాంలో దళితుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రద్దు చేసి జగన్‌రెడ్డి వారి పొట్ట కొట్టారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా భర్తీ చేయలేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కోసం నూతన పారిశ్రామిక విధానం అమలు చేయలేదని విమర్శించారు. బీ.సీ కేటగిరి కింద మెడికల్ సీట్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయలేదన్నారు. అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధ చట్టం అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల్లో నిందితులకు 41సీఆర్‌పీసీ కింద స్టేషన్ బెయిల్ మంజూరు చేశారని అన్నారు. ఎస్సీలకు ఇళ్ల నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రూ.50 వేల అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా నిలిపేశారని వివరించారు. ఉద్యోగాల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ చట్టం సక్రమంగా అమలు కాలేదు. ఎస్సీ నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉన్న అమరావతి రాజధాని నిర్మాణం నిలిపేశారని పేర్కొన్నారు. దళితులకు మేనమామ అని చెప్పుకునే జగన్ రెడ్డి కంస మామలా మారి వారికి ద్రోహం చేశారని అన్నారు. అందుకే దళితులు తిరగబడి రాష్ట్రంలో వైసీపీని తరిమికొట్టారని అన్నారు.

### టీడీపీ హయాంలో దళితులకు మేలు

గత టీడీపీ హయాంలో దళితులకు అన్ని విధాలా మేలు చేశామని వివరించారు. 2014-2019 లో ఐఎస్‌బీ సెక్టార్, పశుసంవర్ధక శాఖ కింద బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా 60శాతం సబ్సిడీతో రూ.2716.70కోట్లతో 2,02,414 మంది ఎస్సీలకు ప్రయోజనం చేకూర్చామని తెలిపారు. భూమిలేని పేదలకు భూమికొనుగోలు పథకం ద్వారా రూ.197 కోట్లతో 2,518 మందికి 2360.77 ఎకరాల భూమి పంపిణీ చేశామని, ఎన్ఎస్ ఎఫ్‌డీసీ కింద రూ.552.55 కోట్లతో 10,634 మంది ఎస్సీ యువతకు ఇన్నోవా కార్లు, రవాణా రంగంలో అధిక విలువ గలిగిన ప్రాజెక్ట్ ఆధారిత యూనిట్లు అందించామన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ద్వారా రూ.29.39 కోట్లతో 669మందికి ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూ రు లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో ఉచితంగా సివిల్స్ కోచింగ్ అందించామని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా రూ.165.29 కోట్లతో 23,389 మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించినట్టు వివరించారు. అంబేద్కర్ ఓవర్సీ స్ విద్యానిధి కింద రూ.32.23 కోట్లతో 437 మంది విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం ఆ పథకానికి అంబేద్కర్ పేరు మార్చి తన పేరు పెట్టుకుని అంబేద్కర్‌నే అవమానించారని మండిపడ్డారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దని, వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలు త్వరలోనే తిరిగి పునరుద్ధరి స్తామని వివరించారు.

## గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవినీతి

- **తణుకు, విశాఖ, గుంటూరు, తిరుపతిలో భారీగా అక్రమాలు**
- **అధికారులతో పాటు నేతల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవు**
- **సీఎంతో చర్చించి విచారణ కమిటీలు వేస్తాం**
- **అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ సమాధానం**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని అసెంబ్లీ వేదికగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. బాండ్ల జారీ చేసిన అధికారులపైనా, ఇందులో ప్రమేయం ఉన్న రాజకీయ నాయకులున్నపైనా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీఆర్ బాండ్ల జారీ చేసిన పట్టణాల వివరాలు, జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలపై టీడీపీ సభ్యుడు అరిమిల్లి రాధాకృష్ణ, మద్దులూరి మాలకొండయ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. 2019 నుంచి 2024 వరకూ రాష్ట్రవ్యాప్తంగా పలు పట్టణాల్లో 3 వేల 301 టీడీఆర్ బాండ్లు జారీ చేసారని చెప్పారు. తణుకు, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో ఆరోపణలు వచ్చాయన్న మంత్రి...అక్కడ.టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించామన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన అక్రమాలపై శాఖాపరమైన విచారణ తో పాటు ఏసీబీ విచారణ కూడా జరుగుతుందన్నారు. ఇప్పటికే తణుకులో శాఖాపరమైన విచారణ పూర్తయిందని, ఏసీబీ విచారణ జరుగుతోందన్నారు. విచారణ నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. తణుకులో చదరపు గజం విలువ 4 వేల 500 రూపాయిలు ఉంటే స్థలం కోల్పోయిన ప్రాంతానికి బదులు దానికి 1.4 కి.మీ దూరంలో ఉండే మరొక ఇంటి నెంబర్ వేసి 22,000 ధరతో బాండ్లు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు. తణుకులో 29 బాండ్ల జారీ ద్వారా 27.96 ఎకరాలకు రూ.63 కోట్ల 24 లక్షలు ఇవ్వాల్సి ఉండగా రూ.754 కోట్ల 67 లక్షలకు బాండ్లు జారీ చేసారని చెప్పారు. అంటే ఒక్క తణుకులోనే రూ.691 కోట్ల 43 లక్షల స్కాం జరిగినట్లు శాఖా పరమైన నివేదిక ఇచ్చినట్లు మంత్రి వివరించారు. తణుకులో ఇప్పటికే ముగ్గురు అధికారులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.

ఇక తిరుపతిలో జరిగిన భారీ స్కాంపై నాలుగు సార్లు విచారణ చేసినా కమిషనర్ సరిగా స్పందించలేదన్నారు...మరోసారి తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణ కమిటీ వేస్తామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో బాండ్ల జారీని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ చేస్తామని, ఎలాంటి విచారణ జరపాలనేది సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఎవరున్నా చర్యలు తీసుకుంటామని, ఎక్కడా రాజీ పడేది లేదన్నారు. రాబోయే రోజుల్లో పకడ్బందీగా ముందుకెళ్తామని చెప్పారు.. భవిష్యత్తులో కూడా అక్రమాలు జరగకుండా ల్యాండ్ వాల్యూ ఇష్టానుసారం కాకుండా రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం లింక్ చేసేలా ముందుకెళ్తున్నట్లు మంత్రి సభ్యులకు తెలిపారు..

మంత్రి నారాయణ సమాధానం తర్వాత సభలో మాట్లాడిన తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ టీడీఆర్ బాండ్ల జారీ వెనుక సూత్రధారిగా ఉన్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తాం

- జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారు
- నేడు ప్రజా ప్రభుత్వంలో బాధితులు బయటకు వస్తున్నారు
- సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నాం
- మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- భూ సమస్యలు, భూ కబ్జాలు, ఆగిన బిల్లులపై వినతులు
- ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య, సీఎంఆర్‌ఎఫ్‌కు అభ్యర్థనలు
- వైసీపీకి తొత్తులుగా పనిచేసిన అధికారులపైనా ఫిర్యాదులు



మంగళగిరి(చైతన్యరథం): జగన్ రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డారని, కూటమి అధికారంలోకి రావడంతో బాధితులు అర్జీలు తీసుకుని వస్తున్నా రని మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళగిరి తెలుగుదేశం ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో వారు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకాలకు, అకృత్యాలకు రాష్ట్రంలో పేదలకే ఎక్కువగా అన్యాయం జరిగింద ని, నియంత జగన్ పాలనలో ఎవరికి తమ గోడు చెప్పుకోవాలో తెలియక అధికారుల వద్దకు వెళ్లినా పట్టించుకోక తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నేడు పేదల ప్రభుత్వంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు పెద్దపీటవేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. అర్జీల ను సంబంధిత శాఖల కు పంపి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారులు కూడా మానవతా దృక్పథంతో అర్జీలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గత ప్రభు త్వంలో పేద, బడుగుల భూములను వైసీపీ నేతలు కబ్జా చేశారు. జగనన్న ఇళ్ల పేరుతో దగా చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా మోసం చేశారు.. అధికారులను తొత్తులుగా చేసుకుని ఇష్టానుసారంగా వైసీపీ నేతలు ప్రవర్తించారు. పేదల ఇళ్లను కూల్చారు.. బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టారని, బాధితులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

## వైసీపీ నేతలు భూమి ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

కడప జిల్లా అవధూత కాశీనాయన మండలానికి చెందిన పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి అనే బాధితుడు తమకు వారసత్వంగా వచ్చిన భూమి 5 ఎకరాల 26 సెంట్లకు వైసీపీ నేతలు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి లింగారెడ్డి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మొరపెట్టు కున్నాడు. కోర్టు తనకే అనుకూలంగా తీర్పు ఇచ్చినా తన భూమిలో తనను సాగు చేసుకో నివ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే మాజీ మంత్రి జవహర్ ఆ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌రెడ్డికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## వేసిన పంటలు కోసేసి అప్పన్న కుమారుల దౌర్జన్యం

గత ప్రభుత్వ హయాంలో అధికారులను లోబరుచుకుని రికార్డులను తారుమారు చేసి తమ భూముల వివరాలను మార్చేసి పొలం తమదైనా వేసిన పంటలను వారు దౌర్జన్యంగా కోసుకుపోతున్నారని బీలా పార్వతి వాపోయారు. ఏలూరు అదనపు జిల్లా న్యాయస్థానం సానుకూలంగా తీర్పు ఇచ్చినా అప్పన్న కుమారుల దౌర్జన్యాలు ఆగడం లేదని వాపోయారు. దీంతో జవహర్ అక్కడి డీఎస్పీకి ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు.

## నిరుపేదల ఇళ్లను వైసీపీ నేతలు కూలగొట్టించారు

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం దన్నానపేట గ్రామంలో సుమారు వంద సంవత్సరాల నుంచి జీవిస్తున్న ఎస్సీ మాల కుటుంబాలకు చెందిన 30 నిరుపేద కుటుం బాల ఇళ్లను టీడీపీకి అనుకూలంగా ఉన్నారని జేసీబీలు తీసుకు వచ్చి కూలగొట్టించారని నెల్లిమర్ల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు టొంపల నర్సయ్య వాపోయారు. పేదల ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వం ఎస్సీలకు పక్కా ఇళ్లు కట్టించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఇల్లు మంజూరు చేయండి

ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం పెద్దకంబలూరు గ్రామానికి చెందిన ఎన్.వెంకటేశ్వర్లు తమకు ఉండటానికి నివాసం లేదని ఇంటిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తునికపాడు గ్రామానికి చెందిన కె.వినోద్ బాబు, డి.రవీంద్రబాబు, ఎం.చైతన్యలు గ్రామ ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ సమస్యలు, సీసీరోడ్డు సమస్యలు, తాగునీటి ట్యాంక్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి సమస్యలు పరిష్కరిం చాలని విజ్ఞప్తి చేశారు.

## పరిహారం చెల్లించకుండా భూమిలో రోడ్డు వేస్తున్నారు

- ప్రకాశం జిల్లా సి.ఎస్.పురం మండలం కోవిలంపాడు గ్రామానికి చెందిన దేవండ్ల తిరుపయ్య తమకు పరిహారం చెల్లించకుండా తమ భూమిలో ఎన్‌హెచ్ 167బీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని, కోల్పోతున్న భూమి వాస్తవ విస్తీర్ణం చూపించకుండా తక్కువ చూపిస్తున్నారని ఎన్నిసార్లు రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారులకు విన్నవించుకున్నా పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

- అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం కుందుర్పి ఎస్సీ కాలనీలో కనీస మౌలిక వసుతులు లేవని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం ఏనాడూ తమ కాలనీని పట్టించుకోలేదని మొరపెట్టుకున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్‌ఎఫ్ కింద ఆదుకోవాలి

- కర్నూలు జిల్లా మద్దికెర మండలం మద్దికెరకు చెందిన మాచినేని వెంకటేశ్వర్లు తాను నిరుపేదనని, తనకు వచ్చిన వ్యాధి కారణంగా కర్నూలు అమిలియో హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నానని, దానికి సుమారు లక్షకు పైనా ఖర్చు అయినట్లు చెప్పారు. పేదరికం కారణంగా అంత డబ్బు చెల్లించలేనని సీఎంఆర్‌ఎఫ్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

- తోటకూర కిరణ్‌కుమార్ తాపీ పనిచేసుకుంటున్న తనకు ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో సంపాదన లేదని, తన ఇద్దరు ఆడబిడ్డలను చదివించుకోలేకపోతున్నానని, ప్రభుత్వం సాయం చేయాలని విన్నవించుకున్నాడు.

## విదేశీ విద్యకు స్కాలర్‌షిప్ మంజూరు చేయాలి

- నీట్‌లో 244 మార్కులు సాధించి విదేశాల్లో ఎంబీబీఎస్ చదవాలనుకున్న తాను గత ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయని, తన సమస్యను పరిష్కరించి నిరుపేద మైనార్టీ అయిన తనను ఉన్నత విద్య కొనసాగించేందుకు విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా స్కాలర్‌షిప్ మంజూరుచేయాలని షేక్ మహ్మద్ జాయెద్ కోరారు.

- నూక చెన్నవర్ధన్ అనే విద్యార్థి తనకు ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు రావడం తో గుంటూరు వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో బీటెక్ జాయిన్ అయ్యేందుకు సీటు వచ్చిందని... తనకు వచ్చిన మార్కుల వల్ల కాలేజీ కొంత ఫీజు తగ్గించినా కూడా మిగిలిన రూ.3 లక్షల ఫీజును తాను కట్టుకోలేనని విద్యాశాఖ మంత్రి తన చదవుకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ నగరపాలక ఉద్యోగుల వినతి

విజయవాడ నగరపాలక సంస్థ వెహికిల్ డిపోలో గత 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న మెకానిక్స్, హెల్పర్లను క్లీన్ ఎన్విరాన్‌మెంట్‌లో చేర్చి జీతాలు పెంచి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు చెందిన పలువురు టీడీపీ నేతలు మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ఇంకా పలువురు అధికారులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తూ టీడీపీ నేతలను ఇబ్బంది పెడుతున్నారని ముఖ్యంగా పోలీస్ శాఖలో వారు ఉన్నారని వారిని మార్చాలని విజ్ఞప్తి చేశారు.





## ఊరూరా పశుగ్రాస క్షేత్రాలకు పచ్చ జెండా

- పాల దిగుబడి పెంపే ప్రధాన లక్ష్యంగా అమలు
- పాడి రైతులకు ఎన్డీయే ప్రభుత్వం ప్రోత్సాహం
- వేతన, సామగ్రి ఖర్చుకు ఎకరానికి రూ.99 వేలు
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): పేద రైతులకు జీవనోపాధి మెరుగుపరిచేందుకు పాల దిగుబడి పెంపే లక్ష్యంగా రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

గడిచిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు తోడ్పాటు అందించేందుకు "ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు" పథకం అమలు చేయగా వైసీపీ వచ్చాక పథకం అమలు చేయక పోగా పాల సేకరణలో నిబంధనలు విధించి ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు.

ఉపాధి హామీ పథకంలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పెంపకం కార్యక్రమాన్ని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇందులో భాగంగా చిన్న, సన్నకారు రైతులు (అనగా 5 ఎకరాలలోపు వారు) తమ పొలంలో కనీసం 25 సెంట్ల నుంచి 2.5 ఎకరాల వరకు పశు గ్రాసాన్ని పెంచేందుకు దుక్కి దున్నడం, విత్తనం / గడ్డి కలుపులు నాటడం, నీటి సరఫరా, ఎరువుల కోసం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు. వేతన, సామాగ్రి ఖర్చుకు రెండేళ్ల కాల వ్యవధిలో ఒక ఎకరానికి రూ.99 వేలు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి రైతుకు అమలుచేయాలని ఉపాధి హామీ, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

## విజయవాడ ఫ్లై ఓవర్ ప్రాజెక్టుపై గడ్కరీ ఆదేశాలు



- నెలాఖరులోగా డీపీఆర్ ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఏఐకి సూచన
- ఎంపీ కేశినేని శివనాథ్ వినతిపత్రంపై స్పందన
- త్వరితగతిన నిర్మాణం పూర్తికి సహకరిస్తామని వెల్లడి

ఢిల్లీ/విజయవాడ: విజయవాడ నగరంలోనే అతిపెద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు రైల్వే బ్రిడ్జ్ వరకు నిర్మించనున్న నాలుగులైన్ల ఫ్లై ఓవర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ కేశినేని శివనాథ్ వినతి పత్రం సమర్పించారు. పార్లమెంటులోని నితిన్ గడ్కరీ చాంబర్‌లో గురువారం కేశినేని కలిసి మూడోసారి బాధ్యతలు చేపట్టిన ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఇదే సందర్భంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విజయవాడ తూర్పు బైపాస్ నిర్మాణానికి అనుమతులిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు రైల్వేబ్రిడ్జ్ వరకు నిర్మించే ఫ్లై ఓవర్ ప్రాజెక్టుపై ఈనెలాఖరు కల్లా డీపీఆర్ సమర్పించేలా ఎన్‌హెచ్‌ఏఐ (జాతీయ రహదారుల సంస్థ)ను ఆదేశించాలని అభ్యర్థించారు. 2024-2025 సంవత్సరంలో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయితే విజయవాడలో ట్రాఫిక్ సమస్య చాలా తగ్గుముఖం పడుతుందని, గన్నవరం విమానాశ్రయానికి తక్కువ సమయంలో చేరుకోవచ్చని వివరించారు. అభ్యర్థనలపై గడ్కరీ సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు డీపీఆర్‌పై ఆదేశాలు జారీచేశారు. మహానాడు జంక్షన్-నిడమానూరు రైల్వే బ్రిడ్జి వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు.

## ఇండియా కూటమితో పొత్తు కోసమే ఢిల్లీకి జగన్

- తిరిగొచ్చిన ఆయన ఇకనైనా అసెంబ్లీకి రావాలి
- రాజకీయ హత్యల వివరాలు సభలో చెప్పాలి
- శాంతిభద్రతలు లేవని గగ్గోలు పెట్టడం ఎందుకు?
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యలు



అమరావతి(చైతన్యరథం): ఇండియా కూటమితో పొత్తు కోసమే వైసీపీ అధినేత జగన్ ఢిల్లీకి వెళ్లినట్టుగా ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చిన జగన్ ఇకనైనా అసెంబ్లీకి రావాలని సూచించారు. అసెంబ్లీ దగ్గర గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చారని, ఇక శాసన సభకు వస్తే బాగుంటుందన్నారు. జగన్ ఢిల్లీ వేదికగా చెప్పిన రాజకీయ హత్యలకు సంబంధించిన వివరాలు సభ దృష్టికి తేవాలని సూచించారు. ఈ అంశంపై చర్చించేందు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో శాంతిభద్రతలు లేవంటూ ఢిల్లీ రోడ్లపై గగ్గోలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అలాంటిది ఏమైనా ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని, ఈ అంశంపై ఈరోజే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

## జగన్... ఆ 36 మంది పేర్లు చెప్పే దమ్ము లేదా?

- అసెంబ్లీకి రాకుండా ఢిల్లీలో మాట్లాడితే ఏం లాభం
- హత్యల వివరాలు అందిస్తే విచారణ చేయిస్తాం
- తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం
- లోకేష్ రెడ్‌బుక్ గుర్తొచ్చి నిద్ర పట్టడం లేదా?
- ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఇప్పటికీ టెదేపా కార్యకర్తలపై దాడులు కొనసాగు తున్నాయని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ ఢిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని ఢిల్లీలో జగన్ అబద్ధాలు చెప్పారు. హత్యకు గురైన వారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేక పోయారు. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్‌కు లేదా? అసెంబ్లీలో అడగ కుండా ఢిల్లీలో మాట్లాడితే ఏం లాభం? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారో మర్చిపోయారా? శాంతిభద్రతల గురించి మాట్లాడే హక్కు ఆయనకు ఉందా? హోంమంత్రిగా జగన్‌ను అసెంబ్లీకి ఆహ్వా నిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం. తప్పుడు వివరాలు ఇచ్చిన ట్టు తేలినా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

## డిసెంబరు లోపు టిడ్కో ఇళ్ల పూర్తికి చర్యలు

- పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తాం
- కేంద్రం అనుమతించినా గత ప్రభుత్వం నిలిపేసింది
- అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి నారాయణ జవాబు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక వసతుల కల్పన వచ్చే డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేసేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మున్సిప ల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. టిడ్కో గృహాలపై అసెంబ్లీ లో టీడీపీ ఎమ్మెల్యేలు పి.జి.వి.ఆర్.నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, తెనాలి శ్రావణ్‌కుమార్, కొలికపూడి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 2014-2019 మధ్య కాలంలో నిర్మించిన టిడ్కో గృహాల ప్రాంతాల వారీ వివరా లు, విశాఖ జిల్లాలో పలు ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు, మౌలిక వసతుల కల్పనపై సభ్యులు సభ్యులు వివరాలు అడిగారు. నారాయణ సమాధానమిస్తూ రాష్ట్రంలో 2014-2019 వరకూ నిరుపేదల కోసం టిడ్కో గృహాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రతి మహిళ తన కుటుంబంతో ఆనందంగా ఉండే ఇళ్లు కట్టాలని ఎంత ఖర్చు యినా పర్వాలేదని సీఎం చెప్పారన్నారు. అమరావతి రాజధాని కోసం దేశవిదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ పేదలకు ఇళ్లు ఎలా ఉన్నాయో అధ్యయనం చేసి ఇక్కడ ఇళ్లు కట్టినట్లు తెలిపారు. దీంట్లో భాగంగా టిడ్కో ద్వారా మొత్తం 7,01,481 ఇళ్లను నిర్మించేందుకు కేంద్రం నుంచి అనుమతి తీసుకున్నట్లు సభకు వెల్లడించారు. వీటిలో 5 లక్షల ఇళ్లకు నాటి టీడీపీ ప్రభుత్వంలో పాలనాపరమైన అనుమతులు జారీ చేసినట్లు చెప్పారు. మొత్తం 5 లక్షల ఇళ్లకు 3,13,832 ఇళ్లకు టెండర్లు పిలవగా 77,371 ఇళ్లు పూర్తయినట్లు తెలిపా రు. మరొక 89,671 ఇళ్లు 75 శాతం, 49,329 ఇళ్లు 50 శాతం పూర్తి చేశామన్నారు. 2,16,370 ఇళ్లు 2019 ఏడాదిలోపే చాలా వరకూ పూర్తి చేసినట్లు తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం 25 శాతం కూడా పూర్తి కాలేదనే సాకుతో కారణంతో 52,192 ఇళ్లను జాబితా నుంచి తొలగించినట్లు వివరించారు. మొత్తం 104 మున్సిపాలిటీల్లో 2,61,640 ఇళ్లు ప్రారంభించినట్లు చెప్పారు. ఇక విశాఖపట్నం పద్మనాభ నగర్‌లో 864 ఇళ్లకు టెండర్లు పిలిచి పూర్తిచేశామన్నారు. అచ్చినాయుడు లోవలో 4608 ఇళ్లు కేటాయించగా 3984 ఇళ్లకు టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ములగాడలో 504 ఇళ్లు కేటాయించగా 336 ఇళ్లు నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక వసతుల కల్పన పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు అందించలేదన్నారు. మొత్తంగా 3,13,832 ఇళ్లను డిసెంబరు నెలాఖరులోగా పూర్తి చేయ డానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నట్లు శాసనసభలో వివరించారు.

## పరారీలో వాసుదేవరెడ్డి... లుక్ అవుట్ నోటీసులు

- విదేశాలకు వెళతారన్న సమాచారంతో అప్రమత్తం
- ఏపీ మద్యం కుంభకోణంలో ఆయనపై అభియోగాలు
- కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, పత్రాల చోరీ
- ముమ్మరంగా గాలిస్తున్న సీఐడీ ప్రత్యేక బృందాలు

అమరావతి (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొంటున్న ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ గత ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి నెలన్నర రోజులుగా పరారీలో ఉన్నారు. ఇప్పటికే పలు అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన కోసం సీఐడీ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న ఆయన మరోవైపు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తన న్యాయవాదుల తో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడలోని ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర కీలక పత్రాలు చోరీ చేశారన్న ఫిర్యాదుతో జూన్ 6న సీఐడీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత రోజే హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీఐడీ సోదాలు నిర్వహించింది. అప్పటికే ఆయన పరారయ్యారు.

చైతన్యరథం

# సాగు, తాగునీటి ప్రాజెక్టుల్లోనూ జగన్‌రెడ్డి బ్యాచ్ దోపిడీ



- తుంగభద్ర పనులను నిలిపివేసి అనంతపురంపై కక్షకట్టారు
- గాజులదిన్నె పనులు చేయించిన విధానంపై దర్యాప్తు చేయిస్తాం
- కేసీ కెనాల్ ఉప కాలువ ఆక్రమణకు బాధ్యులపై చర్యలు
- తుగ్లక్ నిర్ణయాలతో ఐదేళ్లలో ప్రాజెక్టులను నాశనం చేశారు
- ప్రతి ఎకరాకు నీరు, కరువు రహిత రాష్ట్రమే బాబు లక్ష్యం
- బడ్జెట్‌లో అవసరమైన మేర నిధులు కేటాయించేలా చర్యలు
- అసెంబ్లీలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి(చైతన్యరథం):** జగన్ నిర్లక్ష్యం, తుగ్లక్, అనాలోచిత నిర్ణయాల వల్లనే వేలాది ఎకరాలకు సాగు, తాగునీరు అందించే సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసానికి గురై కోట్లాది రూపాయలు నష్టానికి గురయ్యాయని రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టుయే కాదు ఇరిగేషన్ వ్యవస్థను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. ఆయన గురువారం అసెంబ్లీలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. తుంగభద్ర ఎగువ కాలువ పనుల గురించి మాట్లాడుతూ టీడీపీ ప్రభు త్వంలో 70 శాతం పనులు జరగగా దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన 30 శాతం పనులను కొనసాగించకపోగా నిలిపివేయడం దారుణమన్నారు. ఈ పనులకు ఐదేళ్ల వరకు తిరిగి అనుమతులు ఇవ్వకూడదనే తెచ్చిన 365 జీవో జగన్ అనాలోచిత నిర్ణయమన్నారు. దీని వల్ల అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటి సమస్య ఎదురైంద న్నారు. రాయదుర్గం నుంచి ఉరవకొండ వరకు 84 కిలోమీటర్లు ప్రవహించే ఈ కాలువ ద్వారా 2.84 లక్ష ల 992 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందు తుందన్నారు.

### వెనుకబడిన రాయలసీమపై కక్షకట్టారు

తుంగభద్ర ఎగువ కాలువపై లాకులు, రెగ్యురేటర్లు, కట్టడాలు వంటివి ధ్వంసం కాగా 2009లో టీడీపీ ప్రభుత్వం 458 కోట్లు మంజూరు చేయగా 2019 వరకు సాగిన పనులకు 309 కోట్లు ఖర్చయి 70 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 30 శాతం పనులను నిలిపివేయడమే కాకుండా ఐదేళ్ల వరకు మంజూరు చేయరాదనే నిబంధనలతో చేసిన పనులు సైతం ధ్వంసమై వంతెనలు సైతం కూలిపోయాయని చెప్పారు. దీనివల్ల నీటి సామర్థ్యం 2,600 క్యూసెక్కుల నుంచి 1500 క్యూసెక్కులకు తగ్గిపోయిందని తెలిపారు. ఈ కాలువపై అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు రూ.148 కోట్ల ఇప్పించాలని ఆ జిల్లా కలెక్టర్‌తో పాటు నీటి సలహా మండలి కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కనీసం తాగునీటి అవసరాలకు రూ.34 కోట్లు కోరినా పెడచెవిన పెట్టిం దన్నారు. దేశంలోనే తక్కువ వర్షపాతం, వెనుకబడిన ప్రాంతం అనంతపురం జిల్లా అని, నా ఎస్సీలు, బీసీ లు, మైనార్టీలు, ఆడబిడ్డలు అని మాట్లాడే జగన్ ఆ వర్గాలు నివసించే ఈ ప్రాంతంపై ఎందుకు కక్ష కట్టారో అర్థం కావడం లేదన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరానికి నీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత ఆదేశాలు ఇచ్చా రని, పనులు పూర్తయ్యేందుకు అవసరమైన ఎస్టిమేట్లు తయారు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు జరిగే లా చూస్తామని హామీ ఇచ్చారు.

### గాజులదిన్నె ప్రాజెక్టుపై దర్యాప్తు చేయిస్తాం

కర్నూలు జిల్లాలో గాజులదిన్నె మధ్య తరహా ప్రాజెక్టుపై జరుగుతున్న పనులు ఎంత వరకు ఉపయోగపడతాయో దర్యాప్తు చేయిస్తామని తెలిపారు. ఈ పనుల్లో అధికారులు చెప్పేదానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు వ్యత్యాసం ఉందని సభ్యులు చెబుతున్న అంశంపై పరిశీలన చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో వారి నాయకులకు అవసరమైన పనులు చేసుకుని మిగిలిన పనులు వదిలేశారా అనే దానిపై ఆరా తీస్తామన్నారు. పనుల తీరును పరిశీలించి పురోగతి జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని మంత్రి చెప్పారు. ఈ పనులకు సంబంధించి బండ ఎత్తును, వెడల్పును పెంచడం, గేట్లు మరమ్మతులు, వైరు రోప్ కనెక్షన్లు వంటివి జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గుండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టు గేట్లు, అన్నమయ్య గేట్లు పూర్తిగా కొట్టుకుపోయాయన్నారు. తెలంగాణలో పెద్దవాగు ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకుపోవడంతో మన ప్రాంతంలో 15 గ్రామాల వరకు నష్టపోయాయన్నారు. దీనికి సంబంధించి గేట్లు స్పిల్ వే వంటి పనులకు 80 వేల కోట్ల అవసరమవుతుందని గోదావరి బోర్డు తెలిపినా జగన్ వాటా సొమ్ము ఇవ్వక ఈ దుస్థితి ఎదురైందని తెలిపారు.

### కేసీ కెనాల్ ఉప కాలువ ఆక్రమణపై చర్యలు

వేలాది ఎకరాలకు సాగునీరు అందించే కేసీ కెనాల్ సంబంధించి పాలసాగర్ ఉప కాలువ ఆక్రమణలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆక్రమణకు సంబంధించి రెవెన్యూ సర్వే నెంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు సైతం జరిగాయన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రెవెన్యూ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, జలవనరుల శాఖల్లో తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవన్నారు. తాడేపల్లిలో మా ఇరిగేషన్ స్థలంలో ఈఎన్‌సీ, టౌన్ ప్లాన్ అనుమతి లేకుండా జగన్ పార్టీ ఆఫీసు నిర్మాణ ప్రయత్నం చేశారనే విషయాన్ని ప్రస్తావించారు. గత ప్రభుత్వం చిన్నపాటి బోదెపై రెండు మూడు అడుగులు ఆక్రమణ లేకపోయినా ఇబ్బంది పెట్టిందన్నారు.

### ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల్లోనూ దిగమింగారు

టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర బడ్జెట్ 7,00,863 లక్షల కోట్లు ఉంది. ఇరిగేషన్‌కు 51,802 కోట్లు కేటాయించి 44,448 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర బడ్జెట్ 12,18,000 లక్షల కోట్లు అత్యధికంగా ఉన్నప్పటికీ ఇరిగేషన్‌కు 46,374 కోట్లు కేటాయించి 19,220 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. జరిగిన ఈ కొద్దిపాటి పనుల్లోనూ అవినీతి సొమ్ము వైసీపీ నాయకుల జేబులోకి వెళ్లిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి టీడీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిన నిధులను అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి రాగానే రీయింబర్స్‌మెంట్‌గా ప్రాజెక్టుకు ఖర్చు పెట్టకుండా మళ్లించిందని మంత్రి తెలిపా రు. భవిష్యత్తులో కరువు రహిత రాష్ట్రంగా తీసుకువె ళ్లాలని ఉద్దేశంతోనే ఇరిగేషన్‌కు, వ్యవసాయానికి చంద్రబాబు ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్నా రని చెప్పారు. అందులో భాగంగానే వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు.

# ఆల్ ఫేక్ జగన్ బిరుదు ఖాయం

- ఫేక్ ప్రచారాలు మానకుంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు
- తల్లికి వందనంపై ఫేక్ జీవోతో పెయిడ్ బ్యాచ్‌తో ప్రచారమా?
- ఎంతమంది ఉన్నా పథకం వర్తిస్తుందని లోకేష్ క్లారిటీ ఇచ్చారు
- ప్రజలు మీ దుష్ప్రచారాలను అర్థం చేసుకుని ఛీకొడుతున్నారు
- విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతున్నారు
- 50 రోజుల్లోనే కీలక హామీలను అమలుచేసి చరిత్ర సృష్టించారు
- ఎక్స్ వేదికగా జగన్‌పై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫైర్



**అమరావతి(చైతన్యరథం):** ఫేక్ ప్రచారాలు మానకుంటే చరిత్రలో ఆల్ ఫేక్ జగన్‌గా మిగిలిపోతారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా జగన్‌పై ఫైర్ అయ్యారు. ఒక బిడ్డకే తల్లికి వందనమని ఫేక్ జీవోతో పెయిడ్ బ్యాచ్‌తో చేయిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. జూలై 1న పెన్షన్లు ఇవ్వలేమని ఫేక్ ప్రచారం చేశారు.. వాలంటీర్ పాత్ర లేకుండా సచివాలయం సిబ్బందితో ఒకేరోజు పెన్షన్లు అందించాం. రూ.2 వేల పెన్షన్ రూ.3 వేలకు పెంచుతామని చెప్పి ఐదేళ్లకు కూడా రూ.3 వేలు చేయని మీ చిత్తశుద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. చెప్పింది చెప్పినట్టుగా రూ.4 వేల పెన్షన్‌కు ఏప్రిల్, మే, జూన్ నెలల అరియర్స్ రూ.3 వేలు కలిపి జూలై 1న రూ.7 వేల పెన్షన్ ఇచ్చిన చంద్రబాబు నిబద్ధత ఎక్కడ? అని హితవుపలికారు. క్లిష్ట సమస్యలకు సైతం పరిష్కారం చూపగల ట్రబుల్ షూటర్ మా నాయకుడు చంద్రబాబు. హుద్ హుద్‌లో విశాఖ ప్రజలకు పెద్దన్నలా అండగా నిలబడినా, రాజధాని లేని విభజిత రాష్ట్రానికి ఏ కష్టం తెలియకుండా ముందుకు నడిపించినా అది ఆయనకే సాధ్యమైంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజల కోసం పుట్టిన పార్టీ మాది. ఐదేళ్లు జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా ఆఖరి 3 నెలల్లో 6 వేల పోస్టులలో ఫేక్ మెగా డీఎస్సీతో నిరుద్యోగులను మోసం చేసి మీరు చరిత్ర హీనులుగా మిగిలారు. అధికార పగ్గాలు తీసుకున్న తక్షణమే 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ ప్రకటించి మా నాయకుడు చరిత్ర సృష్టించారు. ప్రైవేట్ ఆస్తులను దోచుకోవడానికి మీరు తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బ్రిటీష్ పాలనను తలపిస్తే దాన్ని రద్దు చేసి ప్రజల పక్షాన నిలబడిన ప్రజా నాయకుడిగా చంద్రబాబు మిగిలారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.10 వేల కోట్లు. ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రా నికి 60 వేల కోట్లకు పైగా వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని స్పష్టమైన ప్రకటన వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే రాష్ట్రం సాధించిన అతి పెద్ద విజయాలివి. రాబోయే రోజుల్లో మరిన్ని శుభవార్తలు గ్యారెంటీ. ఐదేళ్లలో అస్తవ్యస్తమైన రాష్ట్రం 50 రోజుల్లోనే కుదురుకునే దిశగా పయనిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం మంచి కోసం కనీసం పట్టించుకోని మీరు అధికారానికి దూరమైతే మాత్రం అల్లాడి పోతూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని ఢిల్లీలో మీరు చేసిన హడావిడిని ప్రజలు చూస్తున్నారు. ప్రజా ప్రభుత్వంపై ఫేక్ ప్రచారాన్ని మానకపోతే ప్రజలు మీకు ఆల్ ఫేక్ జగన్ బిరుదును ఖాయం చేస్తారని హితవుపలికారు.

# తమిళనాడు బోట్లను అడ్డుకోండి

- ఫిషరీస్ కమిషనర్‌కు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం
- కావలి ఎమ్మెల్యే వినతి మేరకు సమస్య పరిష్కారం

అమరావతి(చైతన్యరథం): తమిళనాడు నుంచి నెల్లూరు జిల్లా పరిధిలోని తీర ప్రాంతాలకు వచ్చి వేటాడుతున్న వారిని తక్షణమే అడ్డుకోవాలని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్‌ను గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించా రు. సచివాలయంలోని తన చాంబర్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మంత్రిని కలిసి కావలి, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిధిలోని మత్స్యకారుల ఇబ్బందులను వివరించారు. సమస్యపై త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమిళనాడు నుంచి భారీ పడవల్లో వస్తూ స్థానిక మత్స్యకారులకు చెందిన వలలు నాశనం చేస్తున్నారని తెలిపా రు. పెద్ద పెద్ద పడవల్లో వస్తూ స్థానిక మత్స్యకార వృత్తిని దెబ్బతీస్తున్నారని వివరించారు. దీనికి స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ఇకపై మత్స్యకారులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశించారు.



చైతన్యరథం

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన జగన్ ప్రభుత్వం

- **రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిష్కరిస్తాం**
- **10వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



విజయవాడ తూర్పు (చైతన్యరథం): వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసింది కాబట్టే ఆ ప్రభుత్వాన్నికి పక్కన పెట్టి బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ఓట్లు వేశారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి సమస్యలను తమ ప్రభుత్వం పరిష్క రిస్తుందని అయన అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించి కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ పరిశీలించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీలకు చిన్నపాటి మరమ్మత్తులు కూడా చేయకపోవడంతో దుకాణాలు, ఆసుపత్రులు ఖాళీ చేసి వెళ్ళిపోవాల్సిన పరిస్థితిలు వచ్చాయన్నారు. కేవలం రెండు లక్షలు ఖర్చు పెడితే ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యేదన్నారు. కేవలం కక్ష పూరితంగానే వైఎస్సార్సీపీ ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటుగా, ఉన్న డ్రైనేజీని మెరుగు పరచడానికి కేంద్రం నుంచి నిధులను తెచ్చి పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. డ్రైనేజీ కనెక్షన్ తీసుకోని వారు ఉంటే వెంటనే డ్రైనేజీ కనెక్షన్లు తీసుకోవాలని, అందరూ డ్రైనేజీ కనెక్షన్ తీసుకున్న తర్వాత రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ నాయకులు నిన్న ఢిల్లీలో చేసిన ధర్నా పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో 36 మంది హత్య చేశారని చెప్పిన జగన్మోహన్రెడ్డిని ఆ వివరాలు ఇవ్వమని జాతీయ మీడియా ప్రతినిధులు అడిగితే ఆ వివరాలు చెప్పకుండా పారిపోయారని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఏమాత్రం రాజీ పడమని, లా అండ్ ఆర్డర్ను చేతిలోకి తీసుకుంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన కూడా కేసులు నమోదు చేయడానికి ఏమాత్రం వెనుకాడనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నలుగురు మాత్రమే రాజకీయంగా హత్య గావించబడ్డారని, వారిలో ముగ్గురు టీడీపీకి చెందిన వారు, ఒక వ్యక్తి వైఎస్సార్సీపీకి చెందిన వారు అని చెప్పారు. అలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకూడదని చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. మీడియాకు అబద్దాలు చెబితే ప్రజలందరూ నమ్ముతారని జగన్మోహన్రెడ్డి అనుకోవడం సరికాదన్నారు. ప్రజల్లో కక్ష్యలు పెంచి కొట్టుకుని హత్యలకు పాల్పడితే తనకు రాజకీయంగా లబ్ధిజరుగుతుందని జగన్మోహన్రెడ్డి ఆలోచనలు చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు, రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నాడన్నారు. రాష్ట్రానికి మంచి చేయాలని చూస్తున్న చంద్రబాబునాయుడుకి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

కార్పోరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ.. డివిజన్లో డ్రైనేజీ సమస్యలతో అవస్థలు పడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో టీడీపీకి చెందిన వారు అధికంగా ఉన్నారనే ఇక్కడ ఏ ఒక్క అభివృద్ధి పని వైఎస్సార్సీపీ వారు చేయలేదన్నారు. కనీసం ఒక్క రోడ్డు కూడా ఈ డివిజన్లో నిర్మాణం చేయించులేకపోయామన్నారు. డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం కోసం ఇప్పుడు అంచనాలు రూపొందించారన్నారు. గత 5 సంవత్సరాలుగా ఇక్కడ కాలువలో పూడిక తీసే వారు లేరన్నారు. ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ఈ డివిజన్లోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అపర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, ఇ.ఇ. సామ్రాజ్యం, పొలగాని జగన్మోహనరావు, యార్లగడ్డ కృష్ణమూర్తి, మన్నే జయప్రకాష్, దండమూడి చంద్రశేఖర్, కోనేరు రాజేష్, నందమూరి శ్రీనివాస్, చలసాని వాసు, తుమ్మల వెంకటరత్నం, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పునః వైభవం ఖాయం

- **చంద్రబాబు కృషి ఫలితమే కేంద్ర బడ్జెట్ లో ఏపీకి భారీగా నిధులు**



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రానికి పున: వైభవం ఖాయమని జిల్లా తెలుగుయువత నాయకులు అభిప్రాయపడ్డారు. గురువారం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అధిక మొత్తంలో ఏపీకి నిధులు సాధించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ... అమరావతి రాజధానికి 2024-25 బడ్జెట్లో కేంద్రం 15 వేల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయటం, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముఖత తెలపడం, వైజాగ్ - చెన్నై ప్రత్యేక కారిడార్ కు నిధులు మంజూరు చేయడం, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం, కేంద్రం నుండి నిధులు విడుదల చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామమని అన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వేమలి చైతన్య బాబు, గొలగాన సురేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, నియోజకవర్గ అధ్యక్షులు గంటా రవి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిల ప్రవీణ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు పైడిరాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సంతోష్ వర్మ, నగర ప్రధాన కార్యదర్శి కోదండ రామ్, తెలుగుయువత నాయకులు రాజేష్, చందు, భాను ప్రకాష్, ఇమ్రాన్, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమర్థత వల్లే ఏపీకి భారీగా నిధులు

- **నాడు కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జగన్**
- **కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేసిన గుంటూరు తెలుగుయువత**



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడి పరిపాలన, దక్షత, సమర్థత వల్లనే కేంద్రం నుండి ఏపీకి భారీగా నిధులు వచ్చాయని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. నెలరోజుల కూటమి పాలనలో ప్రజలంతా భయాలు వీడి సుఖశాంతులతో ఉంటె ఓర్వలేక ఢిల్లీలో ఫేక్ ప్రచారాలతో జగన్ పరిశ్రమలు రాకుండా చేయాలని బురదజల్లుతూ అభివృద్ధి నిరోధకుడిగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరిన 7 అంశాలలో 6 అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్థికమంత్రి బడ్జెట్ కేటాయించడాన్ని స్వాగతిస్తూ గుంటూరులో తెలుగుయువత నేతలు గురువారం మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనన్ని నిధులు ఈసారి బడ్జెట్లో కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఏపీకి మొదటిసారిగా రైల్వే ప్రాజెక్టులలో, భారీగా నిధుల కేటాయింపు జరిగిందని, రైల్వే బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు ఈ ఏడాది రూ.9,151 కోట్ల మేర లబ్ధి కలగనుందన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో కేసులమాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని, నేడు రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం అటు సాధారణ బడ్జెట్లోనూ, ఇటు రైల్వే బడ్జెట్ లోనూ భారీగా నిధులు సాధించిందన్నారు. అమరావతి రాజధానికి 15 వేల కోట్లు కేటాయించడంతో పాటు అవసరాన్ని బట్టి ఇంకా పెంచుతామని ప్రకటించడం సంతోషదాయకమని, పోలవరానికి అయ్యే ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు. చెన్నై కొలకత్తా, బెంగళూరు - హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్లోని కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో రాష్ట్రాభివృద్ధి పురోగమనంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన జిల్లాకు తొలి దశలో 50 కోట్ల నిధులు విడుదలతో విభజన హామీలకు కేంద్రం పెద్ద పీట వేసిందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వని నాయకుడిని ఎన్నుకుంటే ఫలితాలు ఇలానే ఉంటాయి అనడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్, ప్రజలు ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పని తీరు ఇదిఒక నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా (బాబు), జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధులు షేక్ షకూర్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు మన్నెం శ్రీనివాసరావు, షేక్ రషీద్, జిల్లా కార్యదర్శులు మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జున రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వేముల ప్రేమ్ చంద్, అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, తెలుగుయువత నాయకులు శేషాద్రి సాంబశివరావు, చింత వినోద్, పొత్తూరి వెంకటేశ్వరావు, చిక్కాల శివ రామకృష్ణ, గుంటూరు తూర్పు ఎస్సి సెల్ అధ్యక్షులు ఆదమ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరపు కొండన్నకు ఘనంగా నివాళులు

- **వర్ధంతిలో పాల్గొన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**
- **వెంకటాపురంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం**

రాప్తాడు (చైతన్యరథం): మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తండ్రి ధర్మవరపు కొండన్న 4వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో కొండన్న ఘాట్ వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిటాల సునీతతో పాటు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిటాల, ధర్మవరపు, పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా కొండన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తన జీవితాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తండ్రి పాత్ర ఎంతో ఉందన్నారు. నా విజయంలో, బాధల్లోనూ వెన్నంటే ఉన్నారన్నారు. ఆయన మరణం మాకు ఎప్పటికీ లోటేనన్నారు..



## ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

- మూతపడిన విద్యా సంస్థలను పునరుద్ధరించాలి
- ప్రభుత్వాన్ని కోరిన నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఎయిడెడ్ విద్యా సంస్థలను గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, మూతపడిన విద్యా సంస్థలను పునరుద్ధరించాలని నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాడు వైసీపీ ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు ఒక పథకం ప్రకారం వాటిని నిర్వీర్యం చేసిందని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని ఎయిడెడ్ విద్యా సంస్థలను పునరుద్ధరించాలన్నారు. పేదవారికి ఉచితంగా విద్య నందించాలనే ఉద్దేశంతో ఎయిడెడ్ విద్యా సంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పారని, వారి చేస్తున్న సేవలను గుర్తించి గత ప్రభుత్వాలు ఆయా విద్యాసంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తూ ప్రోత్సహించాయని అన్నారు. దశాబ్దాల క్రితం నెలకొల్పిన ఈ విద్యా సంస్థలు ఆస్తుల విలువ పెరగడంతో వైసీపీ నాయకులు దృష్టి ఈ సంస్థల ఆస్తులుపై పడిందన్నారు. దాంతో ఆ విద్యా సంస్థలను ప్రభుత్వానికి అప్పగిస్తే, ప్రభుత్వమే నిర్వహిస్తుందని, లేదంటే తక్షణమే ఎయిడ్ ను నిలిపివేస్తామని ప్రకటించింది. కాదంటే యాజమాన్యాలు ఆ విద్యా సంస్థలు ను ప్రైవేటుగా తమకు తామే నిర్వహించుకోవాలని చెప్పింది. నాటి వైసీపీ ప్రభుత్వ విధానాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఉత్తర్వులు మేరకు నాటి ప్రభుత్వం వెనక్కి తగ్గినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగి పోయిందని వేంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 2002 ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా, వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో 423 విద్యా సంస్థలు మూత పడగా, 845 విద్యా సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను వదులుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు గా మారిపోయాయన్నారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన నెల్లూరు వీఆర్ కాలేజీ తో పాటు నెల్లూరులో అనేక ఎయిడెడ్ విద్యా సంస్థలు మూత పడ్డాయని, ఎయిడెడ్ విద్యా సంస్థలపై నారా లోకేష్ సమీక్ష చేసి విద్యా సంస్థలను పునః ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## జగన్ రద్దు చేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలను పున: ప్రారంభించండి

**- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎం. థారు నాయక్**



అమరావతి (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలను తిరిగి పున: ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. థారునాయక్ వినతిపత్రం అందజేశారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంపు క్యాలయంలో చంద్రబాబును కలిసి గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. అనంతరం థారు నాయక్ మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ పాలనలో ప్రజలకు ఇబ్బందులను గురిచేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారని అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు వేధింపులు, అవమానాలు, దాడులు, బలవన్మరణాలే దక్కాయని మండిపడ్డారు. ఐదేళ్లలో గిరిజన తండాలు, గూడేలకు కనీస సదుపాయాలు అందించని అసమర్థుడు జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాలలో ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికే గిరిజనుల నిధులను సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు.

# వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం !

- శాసనసభ సమావేశాలు జరుగుతుంటే పారిపోయిన వ్యక్తి జగన్
- ఢిల్లీలో ధర్నా డ్రామాతో అబాసుపాలైరని ఎద్దేవా చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం) : శాసనసభ సమావేశాలు జరుగుతుంటే పాల్గొనకుండా పారిపోయిన జగన్... ఢిల్లీలో ధర్నా డ్రామాతో అబాసు పాలయ్యారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రెడ్ బుక్ అని జగన్ రెడ్డి కలవరిస్తున్నాడు నువ్వు చేసిన దుర్మార్గాలే ఆ బుక్‌లో ఉన్నాయి' అని మండిపడ్డారు. అసెంబ్లీలో శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్వేతపత్రం విడుదల చేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ ఉన్న జగన్‌రెడ్డి చర్చలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. వినుకొండలో ఇద్దరి వ్యక్తిగత గొడవను రాజకీయ రంగు పులిమి వారిని పరామర్శించడానికి పోయి పథకాల గురించి మాట్లాడావంటే నీ మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తప్పుడు ప్రచారాల తో బురదజల్లే కార్యక్రమాల్లో భాగంగా ఢిల్లీలో ధర్నా చేసి 36 మంది పేర్లు అడిగితే సమాధానం చెప్పలేకపోయారని, నీ అరాచక పాలనలో టీడీపీ, కూటమి కార్యకర్తలు నాయకులపై 3వేలకు పైగా కేసులు పెడితే చంద్రబాబు వివరాలతో సహా కళ్లకు కట్టినట్లు చూపించారని అన్నారు. అవినీతి పరుడు, నేరస్తుడు అయిన వ్యక్తిని శాసన మండలిలో నాయకుడిగా ఎన్నుకోవడం నేర ప్రవృత్తిని బయటపెడుతుందన్నారు. అవినీతి అరాచక పాలనకు 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పినా కూడా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ఉన్న కొద్ది మంది నాయకులు కూడా దుకాణం సర్దేసుకుంటున్నారని, వైసీపీ భూస్థాపితం అవ్వ డానికి ఎంతో కాలం పట్టదన్నారు. ఇప్పటికైనా సభకు వచ్చి సభలో మాట్లాడే ధైర్యం జగన్‌కు ఉందా? అని నిలదీశారు. అమరావతి ప్రజా రాజధానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయింపుల ప్రకటన వస్తే... వైసీపీ నుంచి సానుకూలంగా వైసీపీ నుంచి ఏ ఒక్క నాయకుడు స్పందించలేదన్నారు. అమరావతి కోసం 34వేల ఎకరాలు భూములు ఇచ్చి త్యాగాలు చేసిన రైతులు... ఎన్నో వందల కేసులు పెట్టించుకొని జైలుకు వెళ్లి నాలుగు సంవత్సరాలపైగా పోరాటం చేశారు. చంద్రబాబు కృషితో జాతీయ ప్రాజెక్టు పూర్తి బాధ్యత మాదే పూర్తిగా నిధులు ఇచ్చి పూర్తి చేస్తాం అని కేంద్రం చెప్పిందని, ఎందుకు 11 సీట్లకు పరిమితం అయ్యామో ఆలోచన చేయకుండా జగన్ ఇంకా నేర ప్రవృత్తితో వ్యవహరిస్తుండటం దారుణమన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రూపాయి కూడా నిధులు సాధించలేకపోయారని, కేవలం తన కేసుల నుంచి తప్పించుకోవడానికే ఆనాడు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం దోపిడీంతా బట్టబయలు చేస్తామని, విచారణలో ఆ సొమ్ము అంత రాష్ట్ర ఖజానాకు తీసుకొస్తామన్నారు. ఎవరైతే తప్పు చేశారో దుర్మార్గాలు చేశారో... వాటన్నీటిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దేవినేని ఉమా వెల్లడించారు.

## అధికారం పోవటంతో జగన్ దొంగ దీక్షలకు తెరలేపారు

**- కొమ్మాలపాటి శ్రీధర్ మండిపాటు**




పల్నాడు (చైతన్యరథం): అధికారం పోవటంతో దొంగ దీక్షలకు జగన్ తెరలేపారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో దొంగ దీక్షలు ఆపాలని, వినుకొండలో ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య జరిగిన గొడవని కావాలని రాజకీయ లబ్ధి కోసం పార్టీకి పులిమారన్నారు. సొంత బాబాయ్‌ని దారుణంగా హత్య చేస్తే ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండి ఒక్క విచారణ కూడా చేయనివ్వకుండా అడ్డుకుంది వాస్తవం కాదా అని అన్నారు. కేవలం తన కేసుల నుండి రక్షించాలని మాత్రమే జగన్ ఢిల్లీకి వెళ్ళిందనీ, జగన్మోహన్ రెడ్డి చేసే దొంగ దీక్షలను ప్రజలు నమ్మరని అన్నారు. సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఎం న్యాయం చేస్తాడనీ, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అనేది లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది టీడీపీ కార్యకర్తలను అకారణంగా వైసీపీ నేతలు పొట్టన పెట్టుకున్నారు. రాష్ట్ర సమస్యల పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా ఢిల్లీలో దీక్ష చేసిన దాఖలాలు ఉన్నాయా అని, అమరావతి, పోలవరం గురించి ఢిల్లీలో దీక్షలు చేస్తే బాగుండేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లు ప్యాలెస్ దాటి బయటకు రాలేదునీ, అధికారం పోగానే సమస్యలపై దొంగ దీక్షలు చేయాలి అనే విషయం ఇప్పుడే గుర్తొచ్చిందా అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టాకిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మద్దిరాల గంగాధర్, జిల్లా టీ.ఎన్. టీ.యూ.సి ప్రధాన కార్యదర్శి జాస్తి చంద్ర శేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జగన్ అబద్ధాలు చెప్పటం దుర్మార్గం

**- మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం) : రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు ఎక్కడ జరిగాయో జగన్‌రెడ్డి ఆధారాలు చూపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. ధర్నాల పేరుతో ఢిల్లీలో జగన్ వచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. వివేకా హత్య కేసులో దోషుల్ని శిక్షించాలని జగన్ ఢిల్లీ వెళ్లి ఎందుకు ధర్నాలు చేయలేదని ప్రశ్నించారు. ఐదేళ్లలో జగన్ పాలల్లో ఏపీ రావణకాష్టంగా మారిందని రాష్ట్రంలో ఆర్థికంగా దివాలా తీసిందన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ జగన్ నాశనం చేశారని ఆయన విమర్శించారు. ఐదేళ్లలో అరాచకాలకు సహకరించిన అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తున్న సమయంలో అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టి ధర్నా పేరుతో ఢిల్లీ వీధుల్లో డ్రామాలు ఆడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా గడవక ముందే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లిందంటూ ధర్నాలు చేపట్టడం దారుణమన్నారు. వైసీపీ పాలనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను కనీసం కన్నెత్తి చూడని జగన్... వారి పార్టీలోని ఇద్దరు వ్యక్తులు మధ్య జరిగిన హత్యను శవరాజకీయం వినుకొండలో సరికొత్త నాటకానికి తెర తీశారని మండిపడ్డారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని, ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు మర్యాదపూర్వకంగా కలిసి విజయనగరం సమస్యలపై చర్చించారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మీ గజపతిరాజు సైతం ముఖ్యమంత్రిని కలిసి వారిలో ఉన్నారు.